సాక్షి 24|7
అనంతపురం
గురువారం 4-1-2018



ఘల్లుమన్న జానపదం

ఘనంగా సాగుతున్న బళ్లారి రాఘవ స్మారక ఉత్సవాలు

2



టార్గెట్ టెన్త్

- పదో తరగతిలో 4,078 మందికి డీ గ్రేడ్
- 15-34 మధ్యనే మార్కులు
- గట్టెక్కించేందుకు విద్యాశాఖ అడుగులు
- ఉత్తీర్ణతే లక్ష్యంగా 'అనంత సంకల్పం' ప్రారంభం

ఆపరేషన్ D

జిల్లాలోని ఉన్నత పాఠశాలలు	1,216
ప్రభుత్వ స్కూళ్లు	609
ప్రైవేట్ స్కూళ్లు	507
మొత్తం పదో తరగతి విద్యార్థులు	50,459
ప్రభుత్వ స్కూళ్లలోని విద్యార్థులు	35,905
'డి' గ్రేడులో ఉన్నవారు	4,078

ఆపరేషన్ 'డీ'... పదో తరగతిలో డీ గ్రేడ్‌లో ఉన్న విద్యార్థులను ఎలాగైనా గట్టెక్కించేందుకు జిల్లా విద్యాశాఖ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమిది. కలెక్టర్ హెచ్చరికలతో అప్రమత్తమైన విద్యాశాఖ.. విద్యార్థులను పరీక్షల్లో ఉత్తీర్ణులను చేయడమే లక్ష్యంగా వారికి శిక్షణ ఇస్తోంది. ఇందుకోసం ఉపాధ్యాయులంతా విద్యార్థుల ఇళ్లవద్దకే వెళుతూ... పల్లెనిద్ర చేస్తున్నారు.

"'విద్యార్థుల భవితకు 'పది' ఉత్తీర్ణతే తొలిమెట్టు. ఇది దాటగలిగితే తర్వాత మెట్లు ఎక్కాలనే ఆశ వారిలో వస్తుందనే ఆలోచనతోనే కలెక్టర్ వీరపాండియన్ చొరవతో విద్యాశాఖ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'అనంత సంకల్పం' పేరుతో 48 రోజుల పాటు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తోంది.''

అనంతపురం ఎడ్యుకేషన్ :

పదో తరగతి చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను మదింపు చేసిన గణాంకాల మేరకు జిల్లా వ్యాప్తంగా 4,078 మంది విద్యార్థులు 'డీ' గ్రేడులో ఉన్నారు. వీరికి 15 నుంచి 34 లోపే మార్కులు వస్తున్నాయి. వీరందరినీ ఎలాగైనా 'పది గండం' నుంచి గట్టెక్కించేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టింది.

ప్రారంభమైన 'అనంత సంకల్పం'

పదో తరగతిలో ఏ, బీ, సీ గ్రేడుల్లో ఉన్న విద్యార్థులు ఎలాగూ పాసవుతారు. మరి డీ గ్రేడు విద్యార్థుల

- మిగతా 2లో▸

రెండోరోజూ.. అదే తీరు

- జన్మభూమి సభల్లో వెల్లువెత్తిన నిరసనలు
- సమస్యలపై అధికారుల నిలదీత
- కొనసాగిన టీడీపీ నేతల దౌర్జన్యం



7

తాడిపత్రి టీడీపీలో ముసలం

- ఆధిపత్యంకోసం వలస నేతల పట్టు
- సహించేది లేదంటున్న సీనియర్లు
- దాడులు..ఆందోళనలతో రచ్చకెక్కిన విభేదాలు



3

అనంతపై వివక్ష

"అనంతపురం జిల్లా అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. జిల్లా అభివృద్ధి, సంక్షేమం నా ధ్యేయం"

– జిల్లాకు వచ్చిన ప్రతిసారీ ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లెవేసే మాటలివీ.

కానీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్లు గడిచినా జిల్లాకు రావాల్సినవి... ప్రభుత్వం ఇవ్వాల్సినవి... ప్రజలు కోరుకుంటున్నది ఏదీ జరగలేదు. ఒకరకంగా అడుగడుగునా అనంతపై 'వివక్ష' కనిపిస్తోంది. అనంతపురం నగరాన్ని అర్బన్ మండలం చేయడంలోనూ... నగర పాలక సంస్థలో పంచాయతీల విలీనం ప్రక్రియలోనూ... గుత్తి రెవెన్యూ డివిజన్ ఏర్పాటులోనూ ఇది స్పష్టంగా కనిపిస్తోంది.



- జిల్లా అభివృద్ధిని విస్మరించిన సర్కార్
- అర్బన్ మండలం ఆశలపై నీళ్లు
- కలగానే కార్పొరేషన్‌లో పంచాయతీల విలీనం
- గుత్తి రెవెన్యూ డివిజన్ ఊసెత్తని వైనం
- పట్టించుకోని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు

అనంతపురం అర్బన్: అనంతపురం అర్బన్ మండలం విషయంలో ప్రభుత్వం వివక్ష చూపింది. పక్కనే ఉన్న కర్నూలు నగరాన్ని అర్బన్ మండలంగా ప్రకటించింది. కానీ అనంతపురం నగరాన్ని అర్బన్ మండలంగా చేయాలని పదేళ్లుగా డిమాండ్ చేస్తున్నా ఏ మాత్రం పట్టించుకోలేదు. 2011 జనాభా లెక్కల ప్రకారం నగరంలో 2.63 లక్షల జనాభా ఉంది. రూరల్ పరిధిలో 1.20 లక్షల మంది ఉన్నారు. ఇది అధికారిక లెక్క మాత్రమే. అనధికారిక లెక్కల ప్రకారం

- మిగతా 2లో▸

ప్రజా సంస్కృతి కొనసాగాలి

- రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
- కళారూపాలతో కదం తొక్కిన కళాకారులు
- ఘనంగా సాగుతున్న బళ్లారి రాఘవ స్మారక ఉత్సవాలు



ఉత్సవాల్లో కళాకారుల నృత్యం



నాటకంలో ఓ సన్నివేశం

అనంతపురం కల్చరల్:

ప్రజా సంస్కృతి కొనసాగినపుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి అన్నారు. ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో అనంత వేదికగా సాగుతున్న బళ్లారి రాఘవ స్మారక సాంస్కృతిక ఉత్సవాలు రెండోరోజు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఆర్ట్స్ కళాశాలలో కళా ప్రదర్శనలు పెద్ద ఎత్తున జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాచపాళెంతో పాటు మానవతా తరిమెల అమరనాథరెడ్డి, యుమునారాణి తదితరులు ప్రసంగించారు. ప్రజా సంస్కృతి, ప్రభువుల సంస్కృతి మధ్య తేడాలను వివరిస్తూ కళాకారులు ఆది నుంచీ ప్యూడలిజాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా చైతన్యం కోసం పరితపించారన్నారు. ప్రజలే పరిపాలకులుగా దశదిశలా నిర్దేశం చేయడానికి కళారూపాలే వేదికలయ్యాయని, ఆ సంప్రదాయం కొనసాగాలని ఆకాంక్షించారు. అంతర్జాలం మనిషికి బలహీనతగా మారుతోందన్నారు. దాన్నుంచి బయట పడడానికి కళ తనదైన ప్రభావాన్ని చూపాలని కళాకారులకు సూచించారు.

కలం, గాత్రం ఎక్కుపెట్టాలి:

అంతకుముందు ఉదయం ప్రజానాట్య మండలి 9వ రాష్ట్ర మహాసభలు స్థానిక లలిత కళాపరిషత్తులో ఘనంగా జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసిన ప్రతినిధుల సభకు సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సీపీఎం రాయలసీమ అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఓబులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఇప్పటి వరకు దోపిడీకి వ్యతిరేకంగానే పోరాటం చేస్తూ వస్తున్నామని, ఇకపై ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగానూ పోరాటం చేయాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. కళాకారులందరూ తమ కలం, గానం, గాత్రం అన్నింటినీ ఏకం చేసి ప్రజలను జాగృతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రజానాట్య మండలి సీనియర్ నాయకులు జగరాజు, ప్రజా నాట్యమండలి బాషా, ప్రధాన కార్యదర్శి యాదగిరి తదితరులు బళ్లారి రాఘవ గురించి మాట్లాడారు.



జానపదాలకు నాట్యం చేస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న కళారూపాలు

కళాజాతాలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారులు అద్భుత ప్రదర్శనలతో బళ్లారి రాఘవకు కళానీరాజనాలర్పించారు. థిమ్సా, జమకులు కళారూపాలతో వైజాగ్ కళాకారులు, గురజాడ కళారూపంలో తూర్పుగోదావరి కళాకారులు అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. 'డామిట్ కథ అడ్డం తిరిగింది' నాటకంతో కళాకారులు అందరినీ మెప్పించారు. అలాగే జానపద కళాకారులు ఆటపాటలతో హుషారెత్తించారు. కార్యక్రమంలో జిరసం కార్యనిర్వాహక వర్గ సభ్యులు హరి, జన్నె ఆనంద్, రియాజుద్దీన్, నాగేంద్ర, రసూల్, చింతా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళల జీవన ప్రమాణాలు పెరగాలి

అనంతపురం అగ్రికల్చర్: నిరుపేద, నిస్సహాయ మహిళలను చేరదీసి వారి జీవన ప్రమాణాలు పెరిగేలా నైపుణ్యతతో కూడిన శిక్షణ ఇవ్వడానికి ముందుకు వస్తే తమవంతు సహకారం అందిస్తామని డీఆర్‌డీఏ-వెలుగు పీడీ కేఎస్ రామారావు టాటా ట్రస్ట్ ప్రతినిధులకు సూచించారు. బుధవారం స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయంలో టాటా ట్రస్ట్ ప్రతినిధులు మెర్విన్ జోసెఫ్, హర్షాలాల్ చద్దా, పహదార్ హలీమ్‌తో పాటు ఆ శాఖ పీఎం, డీపీఎం, ఏపీఎంలతో సమావేశం నిర్వహించారు. గత రెండు రోజులుగా ట్రస్ట్ ప్రతినిధులు జరిపిన క్షేత్రస్థాయి పర్యటన గురించి తెలుసుకున్నారు. ప్రధానంగా కదిరి ప్రాంతంలో 10 మండలాలపై దృష్టి సారించాలన్నారు. ఈ ప్రాంతంలో నిరుపేద, నిస్సహాయ మహిళల అభివృద్ధికి కోసం అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. ఇందుకు టాటా ట్రస్ట్ కూడా సహకరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మంది మహిళలకు శిక్షణ ఇచ్చి వారి జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసుకోగా, జిల్లాలో కూడా 5 వేల మంది మహిళల ఆదాయాన్ని పెంచడానికి చర్యలు తీసుకుంటామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

ఫిబ్రవరిలో కియా నుంచి ఉద్యోగ ప్రకటన

- స్థానికులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్న కలెక్టర్

పెనుకొండ రూరల్: కియా కార్ల పరిశ్రమ నుంచి వచ్చే నెలలో ఉద్యోగ ప్రకటన వెలువడుతుందని కలెక్టర్ వీరపాండియన్ తెలిపారు. బుధవారం కియా పరిశ్రమ ప్రాంగణంలో ఆ కంపెనీ సీఈఓ, ఎండీ షిమ్, వైస్ ప్రెసిడెంట్ జూవ్‌లతో కలెక్టర్, అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై కియా ప్రతినిధులతో చర్చించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కియాలో జరుగుతున్న పనుల గురించి కలెక్టర్‌కు కంపెనీ ప్రతినిధులు వివరించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. మొదటిసారిగా కంపెనీ ఎండీ, వైస్ చైర్మన్‌లతో సమావేశం నిర్వహిస్తున్నామని ఫిబ్రవరి మాసంలో కియాలో ఉద్యోగాల కోసం ప్రకటన వెలువడుతుందని, ఉద్యోగ వివరాలు కియా వెబ్‌సైట్, ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంచుతామని చెప్పారు. ఉద్యోగ నియామకాలన్నీ పారదర్శకంగానే జరుపుతామన్నారు. ఉద్యోగాల భర్తీలో స్థానికులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కంపెనీ ప్రతినిధులతో చర్చించామన్నారు. జనవరి 29 నుండి ఫిబ్రవరి 9 వరకు కొరియన్ విద్యార్థులు హ్యాపీ మూవ్ అనే కార్యక్రమం ద్వారా పెనుకొండ పరిసర ప్రాంతాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.

ఆపరేషన్ D

▶మొదటిపేజీ తరువాయి

పరిస్థితేంటి? బాగా ఆలోచించిన డీఈఓ... డీ గ్రేడు విద్యార్థులను ఈసారి ఎలాగైనా కనీస మార్కులతో గట్టెక్కించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి 'అనంత సంకల్పం' అమలు చేస్తున్నారు. రెండు రోజుల కిందట ప్రారంభమైన ఈ కార్యక్రమం చాలామంది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు 'ప్రేరణ'లా నిలుస్తోంది.

అయ్యవార్ల పల్లెనిద్ర

అధికారులతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు క్షేత్రస్థాయికి వెళ్లి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలుస్తున్నారు. ఈ కొద్ది రోజులు పిల్లలు కష్టపడి చదివితే భవిష్యత్ ఎలా ఉంటుందో తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పర్యటించి ఏదో ఒక చోట నిద్ర కూడా చేయాలని నిర్ణయించారు. రాత్రి పది గంటల వరకు. మళ్లీ తెల్లవారుజామునే పాఠాలు చెప్పడంతో పాటు, వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులకు ఏవైనా సబ్జెక్టుల పరంగా ఉన్న అనుమానాలను కూడా నివృత్తి చేస్తున్నారు.

అమలు చేయాల్సినవి ఇవి

- 48 రోజుల అనంత సంకల్పం కార్యాచరణ ప్రణాళికను విధిగా పాటించాలి. హెచ్‌ఎంగా, పాఠశాల బృంద నాయకుడిగా ప్రతి విద్యార్థి ఉత్తీర్ణుడయ్యేలా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి.
- పాఠశాల స్థాయిలో 20 మార్కులకు ప్రశ్నపత్రం తయారు చేసుకుని ఉదయం 8.45 గంటల నుంచి 9.45 గంటల వరకు పరీక్ష నిర్వహించి అదేరోజు మూల్యాంకనం చేసి గ్రేడులను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలి.
- విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేయాలి.
- పరీక్షల్లో ప్రతిభ చూపుతామని ఇందుకోసం ఉపాధ్యాయులకు సహకరిస్తామని విద్యార్థులతో రోజూ ఉదయం ప్రతిజ్ఞ చేయించాలి.

ప్రతి విద్యార్థీ గట్టెక్కాలని...



ప్రతి విద్యార్థి భవిష్యత్ పదో తరగతి మార్కులపైనే ఆధారపడి ఉంటుంది. అందువల్లే డీ గ్రేడ్‌లో ఉన్న వారందరూ ఉత్తీర్ణులయ్యేలా 'అనంత సంకల్పం' పేరుతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. కలెక్టర్‌తో చర్చించి హెచ్‌ఎంలు, ఎంఈఓలు, టీచర్లు, విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రణాళిక సిద్ధం చేశాం. ప్రత్యేకంగా తయారు చేస్తున్న మెటీరియల్ కూడా త్వరలోనే విద్యార్థులకు అందిస్తాం. అంతిమంగా పది ఫలితాల్లో 'అనంత' అగ్రస్థానంలో నిలపడే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.

– జనార్దనాచార్యులు, డీఈఓ

అనంతపై వివక్ష

▶మొదటిపేజీ తరువాయి

అనంతపురం నగరంలో 4 లక్షల జనాభా, రూరల్ పరిధిలో 1.50 లక్ష జనాభా ఉన్నారు. ప్రస్తుతం ఇటు నగరానికి అటు రూరల్‌కు కలిపి ఒకటే రెవెన్యూ మండలం ఉంది. దీంతో ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడంలోనూ, రేషన్ కార్డు, పింఛను, తదితర సంక్షేమ పథకాలకు దరఖాస్తు విషయంలోనూ నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకే కాదు ఇటు అధికారులకూ తిప్పలు తప్పడం లేదు. పరిస్థితి ఇలా ఉన్నా ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదు.

అటకెక్కిన పంచాయతీల విలీనం

మున్సిపాలిటీగా ఉన్న అనంతపురానికి 2005, ఏప్రిల్ 1న కార్పొరేషన్ హోదా కల్పించారు. హోదా పెరిగిందే తప్ప విస్తీర్ణంలో మార్పులేదు. నగర శివారు పంచాయతీలను కార్పొరేషన్‌లోకి విలీనం చేసేందుకు అవసరమైన నివేదిక పదేళ్ల క్రితమే ప్రభుత్వానికి చేరింది. అప్పటి నుంచి విలీనం ప్రతిపాదన ఈ రోజు వరకు ఒక్క అడుగూ ముందుకు పడలేదు. అనంతపురానికి కార్పొరేషన్ హోదా కల్పించిన క్రమంలోనూ రాష్ట్రంలో మరికొన్ని మేజర్ పంచాయతీలకు మున్సిపాలిటీ హోదా కల్పించారు. ఆ తర్వాత కూడా పలు మేజర్ పంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేశారు. అనంతపురం మినహా రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల పరిధిలో పంచాయతీల విలీన ప్రక్రియను ప్రభుత్వం నిర్వహించింది. అనంతపురం నగర పాలక సంస్థ విషయంలో మాత్రం వివక్ష చూపిస్తోంది.

గుత్తి రెవెన్యూ డివిజన్ ఎక్కడ!

జిల్లాలో ప్రస్తుతం అనంతపురం, పెనుకొండ, కళ్యాణదుర్గం, కదిరి, ధర్మవరం రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. కొత్తగా గుత్తిని రెవెన్యూ డివిజన్ చేస్తున్నట్లు ప్రభుత్వ ఏడాది క్రితం ప్రకటించింది. అయితే ఇప్పటి వరకు ఆ ఊసేలేదు. ఈ విషయంలోనూ ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తేవడంలో విఫలమయ్యారు. ఇటు ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితోనూ... ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో జిల్లాకు అన్యాయం జరుగుతోంది.

అన్యాయం జరుగుతోంది

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జిల్లాకు తీరని అన్యాయం జరుగుతోంది. మూడున్నరేళ్లలో జిల్లా అభివృద్ధికి చంద్రబాబు చేసిందేమీ లేదు. అనంతపురం అర్బన్ మండలం డిమాండ్ పదేళ్లుగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం. ఇక గుత్తి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, అనంతపురం కార్పొరేషన్‌లో పంచాయతీల విలీనంపై దృష్టి పెట్టలేదు. ప్రజాప్రతినిధులు పట్టించుకునే పరిస్థితిలో లేరు.

– వి.రాంభూపాల్, సీపీఎం జిల్లా కార్యదర్శి

తాడిపత్రి టీడీపీలో ముసలం

సీనియర్స్ వర్సెస్ జూనియర్స్

తాడిపత్రి తెలుగుదేశంపార్టీలో ముసలం ప్రారంభమైంది. పార్టీలోని సీనియర్లు తమకు అన్యాయం జరిగిందంటూ రోడ్డెక్కారు. ఇటీవల టీడీపీలో చేరిన నాయకుల మాట విని సీనియర్లను పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారని ఆందోళనకు దిగారు.



స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

తాడిపత్రి:

టీడీపీలో ఆవిర్భావం నుంచి పార్టీ జెండా మోసిన (పాత టీడీపీ) నాయకులు, ఇతర పార్టీల నుంచి వలసొచ్చిన (కొత్త) నాయకులకు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మంగళవారం రాత్రి టీడీపీ నేత కాకర్ల రంగనాథ్ తమ్ముడు అయిన 'అన్న ట్రాన్స్‌పోర్టు' నిర్వాహకుడు శేఖర్‌పై జేసీ అనుచరులు దాడి చేసి, ట్రాన్స్‌పోర్టు కార్యాలయాన్ని, లారీలను, ఇన్నోవా వాహనాన్ని ధ్వంసం చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు నేరుగా పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయి.. కౌంటర్ ఫిర్యాదు ఇచ్చారు. బాధితుడు కాకర్ల శేఖర్‌ను రాత్రి నుంచి పోలీస్‌స్టేషన్‌లోనే నిర్బంధించారు.

బుధవారం ఏమి జరిగిందంటే..

విషయం తెలుసుకున్న టీడీపీ నేత, మంత్రి పరిటాల సునీత వర్గీయుడు అయిన కాకర్ల రంగనాథ్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గుత్తా వెంకటనాయుడు, వేలూరి శ్రీనివాసులనాయుడు, బొమ్మిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి,హీరాపురం ఫయాజ్‌బాషా తదితరులు తమ వర్గీయున్ని వదిలిపెట్టాలని అనుచరులతో పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. పట్టణ సీఐ భాస్కర్‌రెడ్డి అప్పటికి స్టేషన్‌కు రాలేదు. గంటల తరబడి వేచి చూసినా ఆయన రాకపోయే సరికి నాయకులు సహనం కోల్పోయి పోలీస్‌స్టేషన్ ఎదుటే రోడ్డెక్కి ఆందోళనకు దిగారు.

బాధితుడినే నిర్బంధిస్తారా..?

టీడీపీ నాయకులు ఆందోళన చేస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న పట్టణ, రూరల్ సీఐలు భాస్కర్‌రెడ్డి, సురేంద్రనాథ్‌రెడ్డి హుటాహుటిన పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, వెంటనే ఆందోళన విరమించాలని కోరారు. బాధితుడైన కాకర్ల శేఖర్‌ను పోలీస్‌స్టేషన్‌లోనే నిర్బంధించి, కేసు ఎలా పెడతారని సీనియర్ (పాత) టీడీపీ నేత కాకర్ల రంగనాథ్ ప్రశ్నించారు. పాతికేళ్లుగా పార్టీ జెండా మోసిన టీడీపీ కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వలస నేతలు టీడీపీని నాశనం చేయాలని కంకణం కట్టుకున్నారంటూ సీనియర్లు బొమ్మిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి ధ్వజమెత్తారు. పార్టీ ఒకరి సొత్తేమీ కాదని, జెండా మోసే ప్రతి కార్యకర్తకూ సొంతమని హీరాపురం ఫయాజ్‌బాషా స్పష్టం చేశారు.

ఎట్టకేలకు శేఖర్ విడుదల

టీడీపీ సీనియర్లకు సీఐలు సర్దిచెప్పి ఆందోళనను విరమింపజేశారు. అనంతరం స్టేషన్‌లో చర్చలు జరిపారు. స్టేషన్‌లో నిర్బంధంలో ఉన్న కాకర్ల శేఖర్‌ను విడిచిపెట్టడంతో వారు శాంతించారు.

వారికి జెండా మోసే అర్హత లేదు

తాడిపత్రి: టీడీపీ జెండా మోసే అర్హత కాకర్ల రంగనాథ్‌కు, జగదీశ్వర్‌రెడ్డికి, ఫయాజ్‌బాషాకు లేదని మున్సిపల్ వైస్ చైర్మన్ బీఎండీ. జిలాన్ బాషా ధ్వజమెత్తారు. జేసీ అనుచరులైన వైస్ చైర్మన్‌తోపాటు తెలుగుయువత నాయకులు అయూబ్, కో ఆప్షన్ సభ్యుడు నియాజ్‌బాషా, సర్పంచ్ రమణ తదితరులు బుధవారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీయార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పాత తెలుగుదేశం (సీనియర్లు) అని చెప్పుకుంటున్న నాయకులు ఈరోజు చేసిన నిర్వాహకం వల్ల పార్టీ వ్యవస్థాపకుడి విగ్రహానికి మకిలి పట్టిందని, అందుకే క్షీరాభిషేకం చేశామని వివరించారు. వారి నోటి నుండి పాత తెలుగుదేశం పార్టీ కొత్త తెలుగుదేశంపార్టీ నాయకులని రావడం చాలా దారుణమన్నారు. మీ ఆగడాలను ప్రశ్నించినందుకే ఈరోజు జేసీ సోదరులను వీడి మీరు బయటికివచ్చారని, పార్టీని బజారుకీడుస్తే త్వరలోనే పట్టణాధ్యక్షుడి హోదాలో వారికి షోకాజ్ నోటీసు జారీ చేస్తామని జిలాన్ బాషా హెచ్చరించారు.

నాతో రూ.5 కోట్లు ఎలా ఖర్చుపెట్టించారు?

తాడిపత్రి: తనకు టీడీపీలో సభ్యత్వం లేకుంటే 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి తనతో రూ.5 కోట్లు ఎలా ఖర్చుపెట్టించారంటూ పరిటాల వర్గీయుడైన కాకర్ల రంగనాథ్ ప్రశ్నించారు. పార్టీ సభ్యతం శాసనసభ్యుడు అందజేయాలి కానీ, తాను జేసీ సోదరులకు ఎక్కడ పోటీ అవుతానోనని తనకు సభ్యత్వం ఇవ్వలేదని వివరించారు. ముళ్లపొదల్లో పేకాటాడే వ్యక్తులకు తనను విమర్శించే స్థాయి లేదన్నారు. తాడిపత్రిలో తెలుగుదేశంపార్టీకి చెందిన ఏ కార్యకర్తకైనా చిన్న కష్టం వస్తే వారికి తాను అండగా ఉంటానని కాకర్ల రంగనాథ్ స్పష్టం చేశారు.

అత్యాచారం కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

బత్తలపల్లి/ ధర్మవరం అర్బన్: బాలికపై అత్యాచారం చేసిన ముద్దాయికి జీవిత ఖైదు శిక్ష పడింది. ఇందుకు సంబంధించిన వివరాలను ధర్మవరం రూరల్ సీఐ శివరాముడు, ఎస్ఐ హారున్‌బాషా బుధవారం ధర్మవరం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గార్లదిన్నె మండలానికి చెందిన బాలిక బత్తలపల్లి మండలంలోని ఆర్డీటీ మనోవికాస కేంద్రంలో ఉంటూ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతోంది. 2017 మార్చి 17న పాఠశాలకు వెళుతున్న బాలికను రాఘవంపల్లికి చెందిన ఆటో డ్రైవర్ సాకే శ్రీరాములు అటకాయించి, అత్యాచారం చేశాడు. మనో వికాస కేంద్రం నిర్వహకులు ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి సీఐలు హరినాథ్, మురళీకృష్ణ కేసు నమోదు చేశారన్నారు. ప్రస్తుత సీఐ శివరాముడు ఆధ్వర్యంలో నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బుడేన్‌సాబ్ వాదనలు వినిపించారు. నేరం రుజువు కావడంతో ముద్దాయి ఆటో డ్రైవర్ రాజుకు యావజ్జీవశిక్షతో పాటు రూ. 51వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి శశిధర్‌రెడ్డి తీర్పు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యాపారి మృతి

హిందూపురం అర్బన్: రోడ్డు ప్రమాదంలో కూరగాయల వ్యాపారి మృతి చెందాడు. పట్టణంలోని చౌడేశ్వరీకాలనీలో కూరగాయల వ్యాపారం చేసే ఈశ్వరప్ప (45) బుధవారం ద్విచక్రవాహనంపై ఆర్టీసీ బస్టాండు సమీపంలోని పెట్రోల్ బంక్ వైపు వెళుతున్నాడు. ఆ వెనుకే వేగంగా వచ్చిన నీటి ట్యాంకర్ ఢీకొనడంతో ఈశ్వరప్ప కిందపడిపోయాడు. క్షణాల్లో అతనిపై ట్యాంకర్ చక్రం వెళ్లింది. వెంటనే ఆస్పత్రికి తరలించినప్పటికీ అప్పటికే ఈశ్వరప్ప మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకుని బోరున విలపించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి హత్య

తాడిపత్రి: పట్టణంలోని సీపీఐ కాలనీకి చెందిన తలారి రాజు అలియస్ పందుల రాజు (32) బుధవారం పాత పెన్నా బిడ్జి వద్ద హత్యకు గురయ్యాడు. ముఖంపైన తీవ్రగాయాలు ఉన్నాయి. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

యువతి ఆత్మహత్య

లేపాక్షి: కంచిసముద్రం పంచాయతీ మద్దిపి గ్రామానికి చెందిన ఉమ (18) మంగళవారం ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కడుపు నొప్పి భరించలేక ఈ అఘాయిత్యానికి పాల్పడిందని తండ్రి అంజినప్ప పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ చంద్రశేఖర్ బుధవారం తెలిపారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట యువకుడి ఆత్మహత్యాయత్నం



వడ్డే సుధాకర్‌ను 108లో ఆస్పత్రికి తీసుకెళుతున్న దృశ్యం

శింగనమల: పోలీసుల తీరును నిరసిస్తూ ఓ యువకుడు పోలీస్ స్టేషన్ ఎదుటే ఆత్మహత్యాయత్నం చేశాడు. వివరాలిలా ఉన్నాయి. శివపురం గ్రామానికి చెందిన వడ్డే సుధాకర్, మరికొంత మంది పేకాట ఆడుతూ పది రోజుల క్రితం పట్టుబడ్డారు. వీరి నుంచి సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే పోలీసులు వీరిని కోర్టులో హాజరు పరచలేదు. తమ సెల్‌ఫోన్, ద్విచక్రవాహనం ఇవ్వాలని సుధాకర్ రోజూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి అడిగేవాడు. కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పి పంపించారు. పోలీసుల తీరుకు నిరసనగా బుధవారం పోలీస్‌స్టేషన్ ఎదుటే పురుగు మందు తాగాడు. గుర్తించిన పోలీసులు వెంటనే అతడిని సీహెచ్‌సీకి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ట్రాక్టర్ బోల్తా..ఒకరు మృతి

నార్పల: సెంట్రింగ్ సామాన్ల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తాపడటంతో అందులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం రాత్రి నార్పల నుంచి తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామానికి సెంట్రింగ్ రేకులు, కట్టెల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ అర్ధరాత్రి 12 గంటల సమయంలో గూగూడు సమీపాన గంగనపల్లి రోడ్డు కనుమ వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. సెంట్రింగ్ సామాన్లపై కూర్చున్న కునుకుంట్ల గ్రామానికి చెందిన అద్దెప్ప (45) అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ నరసింహులు తీవ్రంగా గాయపడ్డాడు. బెంగళూరు ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేశారు.

మనస్తాపంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



గుమ్మఘట్ట: తల్లి మందలించిందని మనస్తాపంతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. గుమ్మఘట్ట మండలం చెరువుదొడ్డి గ్రామానికి చెందిన లింగమ్మ, బోయ గోవిందప్ప దంపతుల కుమార్తె శ్రావణి (16) రాయదుర్గం బాలికల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. కాలేజీకి వెళ్లి ఇంటికి వచ్చిన తర్వాత టీవీలో సీరియల్ చూస్తూ, చదువుకోకుండా వృథాగా సమయం గడిపేదని తల్లిదండ్రులు వెల్లడించారు. ఈ విషయం పై తల్లి కాస్త ఘాటుగా మందలించడంతో మనస్తాపం చెందిన శ్రావణి బుధవారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఐ రాఘవేంద్ర కేసు నమోదు చేశారు.

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

గృహ నిర్మాణాలకు విరివిగా రుణాలు

- అర్హులందరికీ తక్కువ వడ్డీతో రుణ సదుపాయం
- లోన్‌మేళాను ప్రారంభించిన ఏపీజీబీ ఆర్‌ఎం జయసింహారెడ్డి



హౌసింగ్ లోన్‌మేళా ప్రారంభోత్సవంలో రుణ అర్హత మంజూరు పత్రాలు అందజేస్తున్న ఏపీజీబీ ఆర్‌ఎం జయసింహారెడ్డి

అనంతపురం అగ్రికల్చర్: తక్కువ వడ్డీతో రుణం అందిస్తున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు (ఏపీజీబీ) ద్వారా సొంతింటి కల సాకారం చేసుకోవాలని ఆ బ్యాంకు రీజినల్ మేనేజర్ (ఆర్‌ఎం) ఎల్.జయసింహారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఏపీజీబీ ప్రాంతీయ కార్యాలయంలో హౌసింగ్ లోన్‌మేళాను లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా లోన్‌మేళా ఫిబ్రవరి 28వ తేదీ వరకు కొనసాగుతున్నందున ఖాతాదారులు, ఇతరత్రా అన్ని వర్గాలవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణం, మరమ్మతులు, స్థలాలు, అపార్ట్‌మెంట్ల కొనుగోలు తదితర వాటికి రుణం అందిస్తామన్నారు. అన్ని రకాల చార్జీలు మినహాయించి రూ.50 లక్షల వరకు అతి తక్కువ వడ్డీ, ఆపైన రుణాలపై 8.45 శాతం వడ్డీరేటు వర్తిస్తుందన్నారు. ప్రధాన మంత్రి అవాస్‌యోజన పథకం (పీఎంఏవై) కింద అర్హులైన లబ్ధిదారులకు రూ.2.67 లక్షల వరకు రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా రామచంద్రనగర్, మెడికల్ కళాశాల బ్రాంచిల పరిధిలోని ఐదుగురు ఖాతాదారులకు హౌసింగ్‌లోన్లు మంజూరు చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ రోడ్డు శాఖ చీఫ్ మేనేజర్ ఎస్.మస్తాన్‌వలి, సీనియర్ మేనేజర్లు ఎస్.కామేశ్వరరావు, కె.శంకర నారాయణ తదితరులు పాల్గొన్నారు. వివరాలకు 94901 58015, 94901 58839 లో సంప్రదించాలని ఆర్‌ఎం తెలిపారు.

5న టీటీడీసీలో జాబ్ మేళా

అనంతపురం టౌన్: నవత ట్రాన్స్‌పోర్టు బెంగళూరులో క్లర్క్, అసిస్టెంట్ మేనేజర్, డ్రైవర్స్, క్లీనర్స్‌గా పని చేయడానికి ఆసక్తి ఉన్నవారు నగర సమీపంలోని టీటీడీసీలో శుక్రవారం నిర్వహించే జాబ్‌మేళాకు హాజరుకావాలని డీఆర్‌డీఏ పీడీ రామారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు విద్యార్హత, ఆధార్ ఇతర ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు.

కూరగాయల సాగుపై రైతులకు రేపు శిక్షణ

అనంతపురం అగ్రికల్చర్: కూరగాయల పంటలు, ఉల్లి సాగులో చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, మార్కెటింగ్ అంశాల గురించి శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక రైతుబజార్ సమీపంలో ఉన్న ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో రైతులకు శిక్షణ ఉంటుందని ఆ శాఖ డీడీ బీఎస్ సుబ్బరాయుడు, ప్రిన్సిపల్ ఎస్.చంద్రశేఖర గుప్తా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ బి.శ్రీనివాసులు, సాయిల్ సైంటిస్ట్ డాక్టర్ ఎం.విజయశంకర బాబు హాజరై అవగాహన కల్పిస్తారన్నారు. కూరగాయల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 08554-270430, 81420 28268 నంబర్లలో సంప్రదించాలన్నారు.

పతకాలతో అంతర్జాతీయ కీర్తిని అందించండి



క్రీడాకారులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం సప్తగిరి సర్కిల్ : జాతీయ, అంతర్జాతీయ టోర్నీల్లో పతకాలు సాధించి జిల్లాను అంతర్జాతీయ కీర్తిని అందించాలని ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ముకుందానాయుడు అన్నారు. బుధవారం స్థానిక వారి కార్యాలయంలో జిల్లా నుంచి జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో బంగారు పతకాలు సాధించిన నీతు శ్రీ సాయి, వెన్నెలలను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా వారికి రూ. 10 వేల నగదును, ట్రాక్ షూట్, షూస్, క్రీడా సామగ్రిని అందించారు. జాతీయస్థాయిలో పతకాలు సాధించేందుకు కృషి చేసిన శిక్షకుడు రామాంజనేయులును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు గురుస్వామి, ఏఓ రాజా జయశంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కియా ఎండీ, సీఈఓగా కక్ హుస్ షిమ్ నియామకం



కక్ హుస్ షిమ్, కియా సీఈఓ

అనంతపురం అర్బన్: కియా మోటార్స్ ఇండియా ఆపరేషన్ బాధ్యతల నిర్వహణకు ఎండీ, సీఈఓగా కుక్ హుస్ షిమ్‌ను ఆ సంస్థ యాజమాన్యం నియమించింది. ఈ మేరకు కియా మోటార్స్ ఇండియా బుధవారం ప్రకటించినట్లు గ్లోబల్ మీడియా సెంటర్ ప్రతినిధి మహేశ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశంలో కియా మోటార్స్ నిర్మిస్తున్న తొలి తయారీ కేంద్రం నిర్దేశించిన ప్రణాళిక పూర్తి స్థాయిలో అమలుకు షిమ్ కీలక భూమిక పోషిస్తారని ప్రకటనలో సంస్థ పేర్కొంది.

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు :

ఉచిత గదులు	–10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్ర దీపాలంకరణ	–240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి గురువారం నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహామంగళహారతి. అనంతరం ఆలయం మూసివేత.
- మధ్యాహ్నం 2 గంటలనుండి యదావిధిగా పూజల కొనసాగింపు.
- రాత్రి 8.30 గంటలకు మహామంగళ హారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం
32.0°/17.1°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
అనంతపురం న్యూసిటీ- బాలకృష్ణారావు : 9885656873
అనంతపురం అర్బన్- విజయభాస్కర్ : 9010312451
అనంతపురం సిటీ - మంజునాథ్ : 9441888612
అనంతపురం సెంట్రల్- రమణారెడ్డి : 8885845631
అనంతపురం ఎడ్యుకేషన్- నగేష్ : 9010756716
అనంతపురం అగ్రికల్చర్- రామలింగారెడ్డి : 9010310799
అనంతపురం కల్చరల్- మురళీకృష్ణ :9010748990
అనంతపురం రూరల్- సంగప్ప : 9703878799



ఆదర్శం..సావిత్రిబాయి జీవితం

● ఘనంగా తొలి మహిళా ఉపాధ్యాయురాలి జయంతి



బీసీ బాలికల కళాశాల వసతిగృహంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ మహిళ విభాగం నాయకురాళ్లు, విద్యార్థులు

అనంతపురం: దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని నగరంలో వివిధ చోట్ల బుధవారం ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నగర కమిటీ ఆధ్వర్యంలో బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ నగర అధ్యక్షురాలు కృష్ణవేణి కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన సావిత్రబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతి, నాయకురాళ్లు భారతి, లలిత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే మహిళాభివృద్ధి

అనంతపురం న్యూటౌన్: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిపూలేకు రాయలసీమ ప్రజా సంరక్షణ సమితి మహిళా విభాగం నేతలు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఆ సంస్థ జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజమ్మ నేతృత్వంలో పలువురు ఆర్పీఎస్ఎస్ కార్యాలయంలో సావిత్రి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు ఆమె స్ఫూర్తిదాయక జీవితం గురించి ప్రసంగించారు. ఈతరం బాలికలు సావిత్రిపూలేను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో దేవమ్మ, మణెమ్మ, పుల్లమ్మ, సుగుణమ్మ కృష్ణవేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి నిత్య స్ఫూర్తి సావిత్రిబాయి

అనంతపురం అర్బన్: మహిళా ఉద్యమ నేత సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళల సమస్యల పరిష్కారానికి పోరాటం సాగిస్తామని ఏపీ మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వరలక్ష్మి, ఎ.పద్మావతి అన్నారు. సావిత్రిబాయి జయంతిని బుధవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఆ సంఘం నాయకురాళ్లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనతరం కేక్ కట్ చేశారు. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల మహిళల సమస్యల పరిష్కారానికి సావిత్రిబాయి ఎంతగానో కృషి చేశారన్నారు. మానవ హక్కులు, సామాజిక సమస్యలపై మహిళలను చైతన్యవంతుల్ని చేశారన్నారు. కార్యక్రమంలో సమాఖ్య గౌరవాధ్యక్షురాలు చిరంజీవమ్మ, సహాయ కార్యదర్శులు ఆశాబీ, అరణ, నగర అధ్యక్ష కార్యదర్శులు ఖుర్షీదా, జయలక్ష్మి, నాయకురాళ్లు లక్ష్మిదేవి, సరోజమ్మ, కుళ్లాయమ్మ, కమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీఎస్ ఆధ్వర్యంలో...

చదువుల తల్లి సావిత్రిబాబు పూలే



జ్యోతిప్రజ్వలన చేస్తున్న మేయర్ స్వరూప

అనంతపురంన్యూసిటీ: సావిత్రిబాయి పూలే ఆదర్శప్రాయురాలని మేయర్ స్వరూప పేర్కొన్నారు. బుధవారం ఆర్పీఎస్ నాగరాజు ఆధ్వర్యంలో గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్ సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలికల వసతి గృహంలో జయంతి వేడుకను నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాలభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయి పూలే చేసిన కృషి గొప్పదన్నారు.
ఆర్పీఎస్ వ్యవస్థాపకులు నాగరాజు మాట్లాడుతూ సమాజానికి నిత్య స్ఫూర్తి సావిత్రిబాయి అని, కుల రహిత సమాజం కోసం పోరాటం చేసిన వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అనిల్‌కుమార్, ఆర్పీఎస్ నాయకులు బాబా, రఫి, లక్ష్మన్న, రమేష్ పాల్గొన్నారు.

ధీరవనిత సావిత్రిబాయి పూలే

అనంతపురం రూరల్: సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్ ఆదేశాల మేరకు బీసీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బుధవారం కురుగుంట అంధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌ఆర్.నాగభూషణం, యువజన అధ్యక్షులు అనిల్‌కుమార్, ఎంఎండీఏ అధ్యక్షులు ఇమామ్‌లు హజరై సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆశ్రమానికి నిత్యవసర సరుకులను ఆశ్రమ నిర్వాహకునికి అందజేసి అంధుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో యశ్వంత్, రామ్మోహన్ , మధు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో...

అనంతపురం:ఆర్ట్స్ కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతిని జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రంగస్వామి మాట్లాడుతూ సావిత్రిబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిటైర్డ్ అధ్యాపకురాలు జె.పద్మావతి, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సి.మాధవి, శైలజరారాణి, విజయలక్ష్మీ, పల్లవి, శ్రీదేవి, అరుణశ్రీ, శ్రీలత, పీఆర్ఓ శ్రీధర్ పాల్గొన్నారు.

ఒలింపియాడ్ పరీక్షల్లో కేశవరెడ్డి ప్రతిభ



ప్రతిభ చాటిన విద్యార్థులు

అనంతపురం ఎడ్యుకేషన్: గత నవంబరులో జరిగిన క్యాట్ ఒలింపియాడ్ పరీక్షల్లో స్థానిక మారుతీనగర్‌లో ఉన్న కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. గణితం, సైన్స్ అంశాల్లో విద్యార్థుల స్థాయిని అంచనా వేయడానికి నిర్వహించిన ఈ పరీక్షల్లో 6, 9 తరగతులు చదువుతున్న 36 మంది విద్యార్థులు రెండో లెవల్‌కు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. బుధవారం ఆమెతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

వృద్ధాశ్రమ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం టౌన్: వయోవృద్ధుల సంక్షేమం పోషణ కొరకు పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్ షిప్ పద్ధతిన జిల్లాలో నెలకొల్పేయే వృద్ధాశ్రమ నిర్వహణ కోసం ప్రైవేట్ భాగస్వాములు, ఎన్‌జీఓల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వయోవృద్ధుల సంక్షేమ శాఖాధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల ఎన్‌జీఓలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 08554 232380 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయండి



ట్రాన్స్‌కో ఎస్ఈకు వినతిపత్రాన్ని అందజేస్తున్న రవీంద్రారెడ్డి, రైతులు

అనంతపురం టౌన్: రైతులకు అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని రాప్తాడు జెడ్పీటీసీ సభ్యుడు వెన్నపూస రవీంద్రారెడ్డి బుధవారం విద్యుత్ శాఖ ఎస్ఈ వరకుమార్‌కు రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 మంది రైతులకు ఒక్క ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారని, దీంతో తరచూ ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రైతులు సాగు చేసిన పంటలు మొత్తం ఎండు ముఖం పడుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో రాప్తాడు మండల రైతులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలి



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

అనంతపురం టౌన్: బకాయిపడ్డ ఉపకార వేతనాలు, ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, జాన్సన్ బాబులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ నాయకులు బుధవారం వెనుకబడిన సంక్షేమాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో కేవలం స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువు కుంటున్నారన్నారు. విద్యా సంవత్సరం ముగుస్తున్నప్పటికీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు అందకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మనోహర్, విష్ణు, కుళ్లాయప్ప, నరసింహా, వినోద్, సమీర్, ఫయాజ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో

నేడు ఎస్కేయూలో క్యాంపస్ డ్రైవ్

అనంతపురం టౌన్: హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఎస్కేయూలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఉదయం 9 గంటలకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కో ఆర్డినేటర్ అనిత తెలిపారు. కెమిస్ట్రీ విభాగం డిగ్రీ, పీజీ విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్‌లో పాల్గొనాలని ఆమె సూచించారు.

శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి


వినతిపత్రం ఇస్తున్న కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగులు

అనంతపురం టౌన్: విద్యుత్ శాఖలో కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్న ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే బుధవారం విద్యుత్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. విద్యుత్ రంగంలో ఔట్‌సోర్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టే ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డివిజనల్ ఇంజనీర్ నారాయణనాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులు రవికుమార్, ఉపేంద్ర, సురేష్‌బాబు, రాజు, శ్రీకాంత్, రాజగోపాల్, రామక్రిష్ణా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాల సాధనకు కృషి


సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురం సప్తగిరి సర్కిల్: సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఎస్కేయూనివర్సిటీలో బీసీ ఉద్యోగులు, విద్యార్థులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్కేయూ వీసీ రాజగోపాల్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో విశేషంగా రాణించేందుకు విద్య అవసరమని గుర్తించి విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేసిన భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆకుతోటపల్లి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టార్ లజపతిరాయ్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పుల్లారెడ్డి, బావయ్య, బీసీ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్‌రావు, విద్యార్థి సంఘం నాయకులు జయపాల్‌యాదవ్, అక్కులప్ప, శివ, జయచంద్రారెడ్డి, వెంకటేష్ యాదవ్, క్రాంతికిరణ్, హేమంత్, పులిరాజు, సురేంద్రనాయుడు, శీను తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో...

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి జయపాల్‌యాదవ్ మాట్లాడుతూ ఆధునిక భారత చరిత్రలో ధ్రువతారగా సావిత్రిబాయి పూలే నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో అక్కులప్ప, శివ, జయచంద్రారెడ్డి, వెంకటేష్ యాదవ్, క్రాంతికిరణ్, హేమంత్, పులిరాజు, సురేంద్ర నాయుడు, శ్రీన తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పట్టాలెక్కేనా?

- 2018–19 రైల్వే బడ్జెట్‌లో గుంతకల్లు డివిజన్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు
- రూ.244 కోట్లు అవసరమని విజ్ఞప్తి
- ట్రాఫిక్, ప్రయాణికుల సౌకర్యాలకు పెద్దపీట

గుంతకల్లు: 2018–19 రైల్వేబడ్జెట్‌లో గుంతకల్లు రైల్వే డివిజన్ నుంచి రూ.244 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ముఖ్యంగా ట్రాఫిక్, ప్రయాణికుల సదుపాయాలకు తొలి ప్రాధాన్యతనిచ్చారు. డివిజన్ పరిధిలో ప్రధాన రైల్వేస్టేషన్లు అభివృద్ధికి నోచుకోవడం లేదని 'సాక్షి' దినపత్రిక అనేకసార్లు వరుస కథనాలు ప్రచురించింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు, ప్లాట్‌ఫారాల ఎత్తు లేకపోవడంతో రైళ్లు ఎక్కడానికి, దిగడానికి ప్రయాణికులు పడుతున్న ఇక్కట్లతో కథనాలు వచ్చాయి. ఈ కథనాలకు స్పందించిన డివిజనల్ అధికారులు ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబీ), రైల్వే ప్లాట్‌ఫారాల ఎత్తు పెంపునకు ప్రధానంగా నిధులు కేటాయింపులకు ప్రతిపాదనలు పంపారు. ప్రతిపాదనలు ఇలా ఉన్నాయి.



గుంతకల్లు రైల్వే జంక్షన్

ప్రయాణికుల సదుపాయాల కోసం...

గుంతకల్లు డివిజన్‌లో ప్రయాణికుల సదుపాయాల్లో భాగంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ప్లాట్‌ఫారాల ఎత్తు పెంచడం, కోచింగ్ ఇండికేషన్ బోర్డులు తదితర అభివృద్ధి పనులకు రూ.215 కోట్లు అవసరమని నివేదికలు తయారు చేసి పంపారు.

☛ గుంతకల్లు డివిజన్‌లోని దాదాపు 64 డీ అండ్ ఈ కేటగిరీ రైల్వేస్టేషన్లలో హై లెవల్ ప్లాట్‌ఫారం, ప్రయాణికుల సౌకర్యాల కల్పన, మరో 56 రైల్వేస్టేషన్లలో ప్లాట్‌ఫారాల విస్తరణకు రూ.110 కోట్లతో ప్రతిపాదనలు పంపారు.

☛ డివిజన్‌లోని శెట్టిగుంట, ఏర్పేడు, నిడిగల్లు, కడప, కోడూరు, హద్దినగుండు, వీరాపురం, బేవినహళ్, మద్రిచెట్వాల్, చేగుంట రైల్వేస్టేషన్లలో స్టేషన్ బిల్డింగ్ నిర్మాణాలకు, ఆధునీకరణకు రూ.10 కోట్లతో ప్రతిపాదనలు పంపారు.

☛ డివిజన్‌లోని 55 రైల్వేస్టేషన్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబీ) నిర్మాణాలకు రూ.85 కోట్లతో ప్రతిపాదనలు చేశారు.

☛ డివిజన్ పరిధిలోని గుంతకల్లు, ధర్మవరం, గుత్తి, డోన్, యాద్గిరి, ఆదోని, మంత్రాలయం, పాకాల రైల్వేస్టేషన్లలో అత్యాధునిక ఆర్‌డీఎస్ఓ (రీసెర్చ్ డిజైన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) స్పెసిఫికేషన్‌తో కోచ్ ఇండికేషన్ బోర్డులు, ట్రైన్ ఇండికేషన్ బోర్డుల ఏర్పాటుకు రూ.10 కోట్లు ప్రతిపాదనలు పంపారు.

ట్రాఫిక్ ఫెసిలిటీస్ కోసం...

డివిజన్‌లో ట్రాఫిక్ ఫెసిలిటీస్ భాగంగా బైపాస్ లైన్, అడిషనల్ లూప్ లైన్ కోసం రూ.29 కోట్లతో ప్రతిపాదనలు పంపారు.

- డివిజన్‌లోని నంద్యాల–ఎర్రగుంట్ల రైలు మార్గాన్ని చెన్నై–ముంబై ప్రధాన రైలు మార్గానికి అనుసంధానం చేయడానికి ఎర్రగుంట్ల వద్ద బైపాస్ లైన్ ఏర్పాటుకు రూ.17కోట్ల వ్యయ అంచనాలతో ప్రతిపాదనలు పంపారు.
- డివిజన్‌లోని చంద్రగిరి రైల్వేస్టేషన్ సమీపంలో అడిషనల్ లూప్‌లైన్ ఏర్పాటుకు రూ.12 కోట్లతో ప్రతిపాదనలు పంపారు.
- అలాగే గత బడ్జెట్‌లో మద్దికెర–నంచర్ల స్టేషన్ల మధ్య బైపాస్‌లైన్ ఏర్పాటు దాదాపు రూ.50 కోట్లతో ప్రతిపాదనలు పంపారు.

ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత



ప్రయాణికుల సదుపాయాలు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు 2018–19 ఆర్థిక రైల్వే బడ్జెట్‌లో నిధులు కోరుతూ రూ.244 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. అదేవిధంగా గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు పూర్తి నిధులు కేటాయించాలని రైల్వేబోర్డు దృష్టికి తీసుకెళ్లాం.

– విజయప్రతాప్‌సింగ్, డీఆర్ఎం

ఉద్యోగాలు ఇవ్వాలని నిరసన

అనంతపురం అర్బన్: ఉన్నత విద్యను అభ్యసించినా ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా రోడ్డున పడాల్సిన దుస్థితి వచ్చిందంటూ ఫార్మ్–డి (డాక్టర్ ఆఫ్ ఫార్మసీ) పట్టభద్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు కల్పించాలంటూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక ఆందోళనలో భాగంగా బుధవారం పట్టభద్రులు నోటికి మాస్కు వేసుకుని, ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆఫ్ ఫార్మసీ సంఘం అధ్యక్షుడు ఎస్.లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఆరేళ్ల కోర్సు పూర్తి చేసి పట్టభద్రులుగా బయటికి వచ్చిన తమకు ఉద్యోగ కల్పన విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిగ్రీలకు క్లినికల్ ఫార్మసిస్ట్, ఫార్మకో విజిలెన్స్ సెంటర్, ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌లలో ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లినా, ఆందోళనలు చేసినా స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణికి నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎం.జగదీష్, ఎం.మమత, రుద్ర, రాజవర్ధన్, భవాని, తదితరులు పాల్గొన్నారు.


నోటికి మాస్క్ వేసుకుని ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఫార్మ్–డి పట్టభద్రులు

సీఏసీల స్థానాల్లో వలంటీర్లను నియమించాలి


డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం ఎడ్యుకేషన్: ప్రథమ్ సంస్థ అమలు చేస్తున్న టీచింగ్ అట్ రైట్ లెవల్ (తర్ల్) కార్యక్రమానికి నియమించిన క్లస్టర్ అకడమిక్ కోఆర్డినేటర్ల (సీఏసీ) స్థానాల్లో వలంటీర్లను నియమించాలని వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. టీచర్లుగా ఉన్న వారు సీఏసీలుగా వెళ్లడంతో పాఠశాలల్లో చదువుకుంటు పడుతోందని డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులకు ఇతర పాఠశాలల నుంచి సర్దుబాటు చేయాలని కోరారు. టీచర్లకు జన్మభూమి కార్యక్రమం నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీఈఓను కలిసిన వారిలో వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అశోక్ కుమార్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

సింగంపల్లి చెరువుకు నీరు


సింగంపల్లి చెరువులోకి చేరిన నీరు

సాక్షి ఎఫెక్ట్..

ఆత్మకూరు: మండల పరిధిలోని సింగంపల్లి చెరువులోకి అధికారులు నీరు వదలక పోవడంతో చెరువు కింద ఉన్న భూములన్నీ బీళ్లుగా మారుతున్నాయి. వరినార ఎండుతుండటంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో గత నెల 30న సాక్షి పత్రికలో 'బతకనివ్వండి..' అనే శీర్షికతో కథనం వచ్చింది. దీనిపై స్పందించిన సంబంధిత అధికారులు సింగంపల్లి చెరువుకు హంద్రీ నీవా కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

అదే తీరు..!

అధికార పార్టీ నాయకుల బెదిరింపులు.. దాడులు. అడుగడుగునా నిరసనలు.. నిలదీతలు. పోలీసులతో గెంటివేతలు.. భగ్గుమన్న సామాన్యులు.. ఏ ఊరికెళ్లినా అదే తీరు. ఇదీ జిల్లాలో రెండో రోజు చేపట్టిన జన్మభూమి-మాఊరు సభల కొనసాగింపు.

అనంతపురం అర్బన్ :

జన్మభూమి మా ఊరు అంటేనే జనం అసహ్యించుకుంటున్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లిన వారిని అధికార పార్టీ నాయకులు ఎక్కడ పోలీసులతో గెంటివేయిస్తారోనని జంకుతున్నారు. జిల్లా వ్యాప్తంగా రెండో రోజు జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో కూడా ఇన్‌పుట్ సబ్సిడీ, పింఛన్లు, పక్కా గృహాలు తదితర సమస్యలపై ప్రజాప్రతినిధులను, అధికారులను నిలదీశారు.



కంబదూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కుర్చీలతో దాడి చేయడానికి యత్నిస్తున్న టీడీపీ కార్యకర్తలు

టీడీపీ కార్యకర్తల దాడి..

కంబదూరు మండలం కర్తనపల్లి గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సమస్యలను అడిగేందుకు వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరాజు, శివలపై టీడీపీ కార్యకర్తలు కుర్చీలతో దాడికి యత్నించారు. జెడ్పీటీసీ, అధికారుల సమక్షంలోనే ఈ దాడికి యత్నించారు. అలాగే శెట్టూరు మండలం చిన్నంపల్లి, బొచ్చుపల్లి గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజశేఖర్, కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ ప్రభుత్వ పథకాలు టీడీపీ కార్యకర్తలకేనా ఇతరులకు వర్తించవా అని నిలదీశారు. పాత గుంతకల్లు జన్మభూమిలో సమస్యలపై అధికారులను వైఎస్సార్ సీపీ నాయకులు నిలదీశారు. సమాధానం చెప్పలేక అధికారులు వెనుతిరిగారు.



ప్రజా సమస్యలు పరిష్కరించాలని తాను ప్రతిపాదించినా ఏ ఒక్కటీ కావడం లేదంటూ బచ్చేహళ్ళి(శెట్టూరు)లో నేలపై కూర్చొని నిరసన తెలుపుతున్న టీడీపీ ఎంపీటీసీ సభ్యుడు రామప్ప

పింఛన్లు ఇవ్వలేదు..

అర్హులైన వారికి పింఛన్లు, రైతులుకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదంటూ కుందుర్పి మండలం తూముకుంట, తెనగల్లు గ్రామాల్లో జరిగిన సభల్లో అధికారులను వైఎస్సార్‌సీపీ నాయకులు నింగప్ప, రామిరెడ్డి, తిమ్మరాజు తదితరులు అడ్డుకున్నారు. అర్హులైన వారికి పింఛన్లు అందడం లేదని రాప్తాడు మండలం కొత్తపల్లిలో జరిగిన సభలో సర్పంచ్, వైస్ సర్పంచ్ నిరసన తెలిపారు.

ఎన్టీఆర్ ఇళ్ల కోసం ఎస్సీల నిలదీత..

రాయదుర్గం రూరల్ మండలం 74 ఉడేగోళం గ్రామంలో జరిగిన సభలో ఎన్టీఆర్ ఇళ్లు, ఇంటిపట్టాల కోసం అధికారులను దళిత కాలనీ వాసులు నిలదీశారు. ఎన్టీఆర్ ఇళ్లు ఇవ్వాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఇప్పుడేమో మీ సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి కార్యక్రమం అంటూ వచ్చారని అధికారులను, టీడీపీ సర్పంచ్ గురు సిద్దప్పను నిలదీశారు.

అర్హత ఉన్నా పింఛన్లు ఇవ్వరా ?

గుమ్మఘట్ట మండలం బేలోడు, భూపసముద్రం గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభలలో అర్హత లున్నా పింఛన్లు ఎందుకు ఇవ్వడంలేదని అధికారులను ప్రజలు నిలదీశారు. పలుమార్లు అర్జీలిచ్చినా అర్హత కలిగిన మాకు పింఛను ఎందుకివ్వడం లేదని సిద్దరాంపురం గ్రామంలో అధికారులను జరిగిన సభలో వికలాంగులు, వృద్ధులు వితంతువులు నిలదీశారు. బొమ్మనహాళ్ గ్రామసభలో రోడ్డు కోసం ప్రజలు నిలదీశారు. రోడ్డు సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందుల్ని పరిశీలించాలని , జన్మభూమి కార్యక్రమం నుంచి అధికారులను తీసుకెళ్లి అధ్వానంగా ఉన్న రోడ్డును చూపించారు.

సాగు పట్టాలు ఇవ్వాలి..

సోమందేపల్లి మండలంలో జరిగిన జన్మభూమి సభలో అర్హులైన రైతులకు సాగు పట్టాలు ఇవ్వాలని సీపీఎం నాయకులు ఆందోళన చేపట్టారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకుని బయటకు పంపి గేట్లు మూశారు. కణేకల్ మండలం సొల్లాపురం గ్రామంలో జన్మభూమి మూడో విడత రుణమాఫీ కాకపోవడంతో రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగు నీటి సమస్యపై అధికారులను ప్రజలు నిలదీశారు.

మా సమస్యలు పట్టించుకోరా ?

ఉరవకొండ రూరల్ మండలం నెరిమెట్ల గ్రామంలో జరిగిన సభలో రేషన్ కార్డులు, పింఛన్లు కోసం అధికారులను వైఎస్సార్‌సీపీ నాయకులు నిలదీశారు. పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వలేనప్పుడు ఎవరి కోసం జన్మభూమి నిర్వహిస్తున్నారంటూ ఆగ్రహించారు. కూడేరు మండలం ఇప్పేరు గ్రామసభలో సమస్యల పై అధికారులను గ్రామస్తులు నిలదీశారు. కొనకండ్ల గ్రామ సభలో పింఛన్ల కోసం అధికారులన ప్రజలు నిలదీశారు.

ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు

కళ్యాణదుర్గం మండలం మానిరేవులో నిర్వహించిన జన్మభూమిలో ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రైతులు ఆందోళనకు దిగారు. గ్రామంలో సుమారు 600 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని రైతులు, గ్రామ నాయకులు ఎర్రిస్వామి, తిమ్మప్ప జన్మభూమి కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. తహసీల్దార్ శ్రీనివాసులును చుట్టుముట్టారు. గంట పాటు ఆందోళన చేపట్టారు.

'జన్మభూమి అర్జీలు ఆన్‌లైన్ చేయండి'



మడకశిరలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ వీరపాండియన్, వేదికపై స్థానిక ఎమ్మెల్యే ఈరన్న తదితరులు

మడకశిర: జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడూ ఆన్‌లైన్ చేయాలని కలెక్టర్ వీరపాండియన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలోని 3,8వ వార్డులకు సంబంధించిన జన్మభూమి –మాఊరు కార్యక్రమం బుధవారం శివాపురం కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వీరపాండియన్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే ఈరన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జన్మభూమికి సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇళ్ల నిర్మాణంలో మడకశిర, పామిడి మున్సిపాలిటీలు వెనుకబడి ఉన్నాయన్నారు. ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. అర్హులకు మాత్రమే ఇళ్లను మంజూరు చేయాలని సూచించారు. 2018లోగా హంద్రీ–నీవా ద్వారా మడకశిర ప్రాంతానికి సాగు నీరు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే ఈరన్న మాట్లాడుతూ ప్రజాసమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని తెలిపారు.



తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్సీ విప్ పయ్యావుల కేశవ్‌ను నిలదీస్తున్న మహిళలు

ఎమ్మెల్సీ విప్ పయ్యావుల నిలదీత

విడపనకల్లు: మండల పరిధిలోని వేల్పుమడుగులో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఎస్సీ కాలనీవాసులు ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్‌ను నిలదీశారు. స్థానిక మాలవీధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని కాలనీ మహిళలు నిలదీశారు. మరుగుదొడ్ల బిల్లులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ కేశవ్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

ఇదేం రుణమాఫీ !



రుణమాఫీపై అధికారులను నిలదీస్తున్న రైతు సంఘం అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, రైతులు

కణేకల్లు : రుణమాఫీపై రైతులు మండిపడ్డారు.. ఒకటి, రెండో విడతలో రుణమాఫీ అయి మూడో విడతలో రుణమాఫీ కాక పోవడం.. అర్హులైన 50 మందికి అసలే రుణమాఫీ చేయక పోవడంతో ఇదేం రుణమాఫీనని రైతులు అధికారులపై నిప్పులు చెరిగారు. కణేకల్లు మండలం సొల్లాపురం గ్రామంలో జరిగిన జన్మభూమిలో ఇదే విషయమై రైతు సంఘం అధ్యక్షులు జయచంద్రారెడ్డి, రైతులు అధికారులు, నాయకుల్ని నిలదీశారు. ఉరవకొండ మండలం నింబగల్లు సిండికేట్‌బ్యాంకులో రుణాలు తీసుకొన్న సొల్లాపురం, ఎన్.హనుమాపురం గ్రామానికి చెందిన రెండువేల మందికి మొదటి రెండు విడతల్లో రుణమాఫీ అయ్యిందని మూడో విడతలో మాత్రం రుణమాఫీ కాలేదని మండిపడ్డారు.

రేయ్.. జాగ్రత్త



శింగవరం జన్మభూమి కార్యక్రమంలో బాలనరసింహుడిపై చిందులేస్తున్న టీడీపీ నాయకుడు

యల్లనూరు: నువ్వు ఎందుకు అన్నీ..పూసుకుంటున్నావ్.. రేయ్ జాగ్రత్త ..చూసుకో.. అంటూ టీడీపీ నాయకులు ప్రభుత్వ విప్, శింగనమల ఎమ్మెల్యే యామినిబాల ముందే ఓ దళిత నాయకుడ్ని అవమానించారు. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని దంతలపల్లి, శింగవరం గ్రామాల్లో అధికారులు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. శింగవరంలో జరిగిన కార్యక్రమంలో అదే గ్రామానికి చెందిన బాలనరసింహుడు ఎమ్మెల్యే ముందుకు వచ్చి గ్రామంలోని ఎస్సీ కాలనీకి తాగునీటి సౌకర్యం లేదని, అంతే కాక గతంలో గ్రామంలో చౌకదుకాణ డీలర్ షిప్‌ను ఎస్సీలకు ఇవ్వాలని, జన్మభూమికి గ్రామ సర్పంచ్ హాజరు కాకుండా ఆమె భర్త హాజరు కావడం ఏంటని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో ఆమె వెనుక వచ్చిన టీడీపీ నాయకులు ఆయనపై చిందులేశారు. అసభ్య పదజాలంతో దుర్భాషలాడారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీదవాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.
– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్లపల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయిండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.
– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra



వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

● జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

● ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

● పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

● రాఖీ బంధం



● ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ



రైతు బతుకుల్

పాలు పె

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్ర


మంచిరోజులొస్తాయ్..


చల్లంగుండు బేటా!


అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్


జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

...భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

...ల్లో... ...ంగిస్తా!


మెరిసిన సంతోషం

...రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



...జాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.


ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

అనంతపురం | గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

కొక్కొరోకో.. కొక్కెరతో ముప్పు!



- నిర్లక్ష్యం చేస్తే కోళ్ల ప్రాణాలకు ప్రమాదం
- మరీ ఎక్కువైతే బర్డ్‌ఫ్లూకు దారి తీసే అవకాశం
- రేపటి నుంచి ఉచితంగా 3.50 లక్షల కోళ్లకు టీకాలు
- పశువ్యాధి నిర్ధారణ కేంద్రం ఏడీ డాక్టర్ రామచంద్ర



అనంతపురం అగ్రికల్చర్ :

కొక్కెర తెగులే కదా అను కొని నిర్లక్ష్యం చేస్తే దాని పర్యవ సానం తీవ్రంగా ఉంటుందని నగరంలోని పశువ్యాధి నిర్ధారణ కేంద్రం (యానిమల్ డిసీసెస్ అండ్ డయోగ్నస్టిక్ ల్యాబ్) సహాయ సంచాల కులు (ఏడీ) డాక్టర్ ఎస్.రామచంద్ర తెలిపారు. ఈ తెగులు సోకకుండా ముందస్తుగా కోళ్లకు టీకాలు వేయించుకోవాలన్నారు. అందులో భాగంగా పశుసంవ ర్ధకశాఖ జేడీ డాక్టర్ బి.సన్యాసిరావు ఆదేశాల మేరకు ఈనెల 5వ తేదీ నుంచి నెలాఖరు వరకు జిల్లా వ్యాప్తంగా 2.50 లక్షల నాటీ, పెరటి కోళ్లకు ఉచితంగా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు.

కొక్కెర తెగులు ప్రమాదం

కోళ్లకు సోకే కొక్కెర తెగులు చాలా ప్రమాదకరం. అది తీవ్రమైతే ప్రాణాంతకమైన బర్డ్‌ఫ్లూ వ్యాధికి దారితీసే ప్రమాదం ఉంటుంది. ప్రస్తుతానికి జిల్లాలో అలాంటి పరిస్థితులు లేవు. కొక్కెర తెగులు తీవ్రత చాలా తక్కువ గా ఉండగా, బర్డ్‌ఫ్లూ లక్షణాలు ఎక్కడా కనిపించడం లేనందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొక్కెర తెగులును రానీఖెట్ డిసీసెస్ (ఆర్‌డీ) లేదా వెరీ విరులెంట్ న్యూకాస్టల్ డిసీసెస్ (వీవీఎన్‌డీ) అని పిలుస్తారు. ఇందులో ఐదు రకాలు ఉన్నా శ్వాసకోశ, మెదడు, నరాలు, పొట్ట, పేగులకు సంబంధించి వచ్చేవి ఎక్కువ.

వ్యాధితో కలిగే నష్టాలు ఇవీ

వ్యాధి సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. వ్యాధి సోకిందంటే కనీసం 50 శాతం వరకు కోళ్లు మరణిస్తాయి. వైరస్ సామర్థ్యం మరీ ఎక్కువ చూపిస్తూ వంద శాతం మరణాలు కూడా ఉంటాయి. ఇలా మరణాలు ఎక్కువై నప్పుడు ఒక్కోసారి ప్రమాదకరమైన బర్డ్‌ఫ్లూ వ్యాధికి దారితీయవచ్చు. కొక్కెర తెగులు సోకితే గుడ్ల ఉత్పత్తి, ఎదుగుదల పూర్తిగా తగ్గిపోతుంది.

టీకాలు ఉపయోగించుకోవాలి

ఈనెల 5 నుంచి నెలాఖరు వరకు ఉచితంగా వేసే టీకాలను నాటీ, పెరటి కోళ్ల పెంపకం దారులు ఉప యోగించుకోవాలి. గతంలో వ్యాధి ఎక్కువగా కనిపించిన ప్రాంతాల్లో తప్పనిసరిగా టీకాలు వేస్తాము. ప్రస్తుతం 2.32 లక్షల పెద్ద కోళ్లకు, 78,800 చిన్నపిల్లలకు టీకాలు వేస్తున్నాం. కొక్కెర తెగులుతో పాటు కోళ్లలో బొబ్బ వ్యాధికి 38,200 డోసులు టీకాలు వేస్తున్నాం.

ఇవీ వ్యాధి లక్షణాలు



గ్రామీణ ప్రాంతాల్లో కోడి ఎగిరి కింద పడి చనిపో యింది. మెడ సొట్టబోతుంది. కాళ్లు వంకర్లు తిరిగి కోళ్లు చనిపోయినట్లు కనిపిస్తే కొక్కెర తెగు లు లక్షణాలుగా పరిగణించాలి. అన్ని రకాల కోళ్ల తో పాటు బాతులు, ఈము కోళ్లకు కూడా ఈ వ్యాధి సోకుతుంది. మూడు వారాలు దాటిన కోడి పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. పోస్టు మార్టం చేసిన సందర్భంలో పొట్ట, మెదడు, నరాలపై ఎర్రటి చారలు కనిపిస్తాయి. పేగుల్లో అల్సర్లు కనిపిస్తాయి. ఇది సూక్ష్మక్రిముల ద్వారా వ్యాపించే వైరస్ వల్ల సోకుతుంది.

బిగ్ సేల్

కిలో పట్టుగూళ్లు రూ.650



పట్టుగూళ్ల మార్కెట్‌లో రైతు చంద్రశేఖర్‌రెడ్డి

కదిరి: కదిరి పట్టు గూళ్ల మార్కెట్‌లో బుధవారం కిలో పట్టుగూళ్లు రికార్డుస్థాయిలో రూ.650 పలికాయి. బైవాల్టిన్ రకం గూళ్లు కావడంతో రైతుకు ప్రోత్సా హం కింద కిలోకు మరో రూ.50 అదనంగా అందజేసినట్లు మార్కెట్ మేనేజర్ ఆత్మా రెడ్డి తెలిపారు. 100 మల్బరీ గుడ్లను తీసుకెళ్లిన కదిరి మండలం మొటుకుపల్లికి చెందిన రైతు చంద్రశేఖర్‌రెడ్డి 90 కిలోల పట్టుగూళ్లు పండించి రూ.63వేలు ఆదాయం పొందారన్నారు. రైతు మాట్లా డుతూ తనకు రూ.12 వేలు మాత్రమే ఖర్చయిందని, రైతులకు మల్బరీ సాగు లాభదాయకంగా ఉంటుందన్నారు.

ప్లే ఫీల్డ్స్ స్థలాల పరిశీలన



బోరంపల్లిలో ప్లే ఫీల్డ్స్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం సప్తగిరి సర్కిల్: జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న ప్లే ఫీల్డ్‌లను జిల్లా ప్లే ఫీల్డ్స్ కోఆర్డినేటర్ అక్కులప్ప బుధవారం పరిశీలించారు. జిల్లాలోని కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి, కంబదూరులోని ప్లే ఫీల్డ్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాకు మొత్తం 324 పాఠశాలల్లో వీటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వాటిలో 109 పాఠశా లలకు వర్క్‌ఆర్డర్లు అందాయని, 85 పాఠశాలల్లో పనులు జరుగుతు న్నాయన్నారు. జిల్లాలో ప్లే ఫీల్డ్స్ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయా మండలాల ఎంపీడీఓ, ఏపీఓలతో సమావేశాలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ నెలాఖరులోపు మిగితా వాటిని పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని వివరించారు.

జిల్లా అభివృద్ధికి కృషి

- ఇన్‌చార్జ్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా

బత్తలపల్లి: అనంతపురం జిల్లా సర్వతోముఖాభి వృద్ధికి ప్రభుత్వం కృషి చేయనున్నట్లు జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొ న్నారు. బుధవారం మాల్యవంతంలో సర్పంచు కప్పల హేమలత అధ్యక్షతన జన్మభూమి – మాఊరు సభ నిర్వహించారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే జి.సూర్యనారాయణ హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భజలాలు పెంపొందించడానికి హంద్రీ–నీవా నుంచి కృష్ణా జలాలను ధర్మవరం, బుక్కపట్నం చెరువుతో పాటు పలు చెరువులకు నీరు ఇచ్చినట్లు తెలిపారు. చిత్రావతి నదిలో 10 టీఎంసీల నీటిని నిల్వ చేయనున్నామని, దీని ద్వారా పలు చెరువు లకు నీరు ఇవ్వడమేకాక భూగర్భజలాలు పెరు గుతాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడే ళ్లుగా పీఏబీఆర్ నీటితో జిల్లాలోని పలు చెరువుల తో పాటు నియోజకవర్గంలోని పలు చెరువులు 50 శాతం మేర నింపినట్లు తెలిపారు. అనం తరం రైతు రథం ట్రాక్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రమామణి, ఐసీడీఎస్ పీడీ వెంకటేశం, డ్వామా పీడీ రామా రావు, ఆర్డీఓ బాలానాయక్, ఐసీడీఎస్ సీడీపీఓ

తగ్గిన చలితీవ్రత

అనంతపురం అగ్రికల్చర్: పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు గత మూడు రోజులుగా స్వల్పంగా పెరగడంతో చలితీవ్రత కాస్త తగ్గుముఖం పట్టింది. బుధవారం తనకల్లు 13.2 డిగ్రీలు, మడకశిర 13.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా మిగతా మండలాల్లో 14 నుంచి 19 డిగ్రీలు, గరిష్ట ఉష్ణోగ్రతలు 30 నుంచి 33 డిగ్రీల మధ్య కొనసాగాయి. గాలిలో తేమ ఉదయం 75 నుంచి 85, మధ్యాహ్నం 25 నుంచి 40 శాతం మధ్య రికార్డయ్యింది. గాలులు గంటకు 5 నుంచి 7 కిలోమీటర్ల వేగంతో వీచాయి. ఉష్ణోగ్రతలు పెరగడం, గాలివేగం తగ్గడంతో చలితీవ్రత కాస్తంత తగ్గింది. మూడు రోజులుగా పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు పెరగడంతో చలి కాస్త తక్కువైంది.

ప్రజాస్వామ్యం మంటగలిసింది

- పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే జంకుతున్న జనం
- విలేకరుల సమావేశంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆవేదన



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

యల్లనూరు: తాడిపత్రి ప్రాంతంలో ప్రజాస్వామ్యం మంటకలిసి పోయింది.. దాన్ని పరిరక్షించాల్సిన పోలీసు లు విధులు పక్కనబెట్టి అసాంఘిక కార్యకలాపాలకు అండగా నిలుస్తున్నారని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన తిమ్మంపల్లిలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాడిపత్రి ప్రాంతంలో ప్రజాస్వామ్యం ఎక్కడా కనిపించ డంలేదని, పోలీసులే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా గా మారారని ఆరోపించారు. పోలీస్ అధికారులు వారి స్థాయిని మరచి డిసెంబర్ 31న రాత్రి అధికార పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ ఇంటికెళ్లి, అక్కడ కేక్ కట్ చేసి, సంబరాలు చేసుకోవడం దారుణమన్నారు. గత మంగళ వారం రాత్రి తాడిపత్రి పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఓ కార్యకర్త ఇంటిపై అదేపార్టీకి చెందిన మరో కార్యకర్త దాడి చేసి, లారీలు, ఇన్నోవా వాహనాలను పోలీసుల ఎదుటే ధ్వంసం చేశారన్నారు.

పోలీసుల తీరుతోపై ప్రజలు చీదరించుకుంటున్నారు : పోలీసులు వ్యవహరిస్తున్న తీరునుచూసి సాధారణ ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలన్నా భయపడుతున్నారన్నారు. ఏమైనా జరిగితే పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం కన్నా గుడికి వెళ్లి 'దేవుడా నీవే దిక్కు' అని వేడుకునే పరిస్థితి నెలకొంద న్నారు. ఇది ఇలాగే కొనసాగితే బీహార్ లాంటి రాష్ట్రాల్లో చాలా మంది రక్షణ కోసం దళాలను ఏర్పాటు చేసుకున్న ట్లుగా తాడిపత్రి ప్రాంతంలోనూ ఏర్పాటు చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా దళాలను ఏర్పాటు చేసుకుంటే లా అండ్ ఆర్డర్ పోలీసుల చేతి నుంచి వెళ్లిపోతుందన్నారు. పోలీస్ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి అధికార పార్టీ నాయ కుల ఇంటి వద్దకు వెళ్లి గులాం చేయడం మాని, వారు ఇచ్చే మామూళ్లకు లోబడి మట్కా, జూదం తదితర వాటిని పోత్సహించకుండా ఉండాలన్నారు. అంతే కాకుండా ఎవరైన సాధారణ వ్యక్తులు స్టేషన్‌కు వస్తే అధికార పార్టీ ఎమ్మెల్యే ఇంటి వద్దకు వెళ్లండి, లేకుంటే ఓ నాయకుడిని కలవండి' అని చెప్పడం మానుకుని, ప్రజలకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

ఆశా వర్కర్లకు చీరల పంపిణీ



ఆశా వర్కర్ల చీరల నాణ్యతను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ కేవీఎన్ఎస్ అనిల్‌కుమార్

అనంతపురం న్యూసిటీ:ఆశావర్కర్లకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. బుధవారం వైద్య ఆరోగ్యశాఖకు 5,540 చీరలను జాతీయ ఆరోగ్య మిషన్ నుంచి అందాయి. వాటి నాణ్యతను డీఎంహెచ్‌ఓ డాక్టర్ కేవీఎన్ఎస్ అనిల్‌కుమార్ పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2,770 ఆశాలకు రెండు చొప్పున చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే 3,448 మందికి చీరలందించారని, జన్మభూమి కార్యక్రమం కారణంగా మిగితా వారికి త్వరలో అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. మూడేళ్ల తర్వాత చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు.

11న పుట్టపర్తికి సీఎం చంద్రబాబు

పుట్టపర్తి అర్బన్ : పుట్టపర్తి హిల్‌వ్యూ స్టేడియంలో ఈనెల 11వ తేదీన జరగనున్న సత్యసాయి విద్యార్థుల స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొనడానికి సీఎం చంద్రబాబు విచ్చేస్తారని జాయింట్ కలెక్టర్–2 ఖాజామొహిద్దీన్ పేర్కొన్నారు. పుట్టపర్తికి బుధవారం విచ్చేసిన ఆయన సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్‌జే రత్నాకర్, ప్రసాదరావు, డీఎస్పీ రామవర్మ, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ శ్రీనాథ్, ఈఈ మురళీకృష్ణ తదితరులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. సీఎం బుక్కపట్నం, ధర్మవరం చెరువుల్లో నిర్వహించే తెప్పోత్సవాలకు విచ్చేస్తున్న సందర్భంగా పుట్టపర్తి రావచ్చని దీంతో ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఆయా అధికారులతో కలిసి పలు ప్రదేశాలను పరిశీలించారు. సీఎం తొలుత పుట్టపర్తి వి మానాశ్రయంలో దిగి నేరుగా ప్రశాంతి ని లయం చేరుకుని సత్యసాయి బాబా మహా సమాధిని దర్శించుకుంటారన్నారు. అక్కడి నుంచి ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకున్న అత్యాధునిక సత్యసాయి సెంట్రల్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించి, హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించే స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటారన్నారు. అక్కడి నుంచి బుక్కపట్నం చెరువులో తెప్పోత్సవం కార్యక్రమంలో పాల్గొని, ధర్మవరం బహిరంగ సభకు వెళ్లనున్నట్లు చెప్పారు. అయితే ఇది అధికారికంగా వెలువడలేదన్నారు. తొలుత సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ కార్యాలయంలో ఆర్‌జే, ప్రసాద్‌రావుతో అరగంటకు పైగా చర్చించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ, ఆర్‌అండ్‌బీ డీఈ వెంకటసుబ్బయ్య, ఏఈ బాలకాటమయ్య ఉన్నారు.

భారత జట్టులో స్థానమే లక్ష్యం కావాలి

అనంతపురం సప్తగిరి సర్కిల్: భారత జట్టులో చోటు సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని ఆర్డీటీ హాస్పిటాలిటీ డైరెక్టర్ విశాల ఫెర్రర్ తెలిపారు. ఆర్డీటీ క్రీడా మైదానంలోని ఆడిటోరియంలో బుధవారం ఆర్డీటీ హాకీ జట్టుకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఆమెతో పాటు ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్, సప్తగిరి క్యాంపర్ జీఎం హనీఫ్‌లు హాజరయ్యారు. హాకీ అనంతపురం కార్యదర్శి విజయ్‌బాబు అధ్యక్షత వహించారు. ఇటీవల బెంగళూరులో జరిగిన బీ–డివిజన్ విన్నర్స్‌గా, సీ–డివిజన్ రన్నర్స్‌గా నిలిచిన జట్లను వారు అభినందించారు. జిల్లాలో హాకీ.. క్రికెట్‌కు ధీటుగా అభివృద్ధి సాధిస్తోందని చెప్పారు. అనంతరం క్రీడాకారులకు నగదు బహుమతులను అందించారు. కార్యక్రమంలో హాకీ కోచ్‌లు లక్ష్మీనారాయణ, అంకిత పాల్గొన్నారు.



డివిజన్ విన్నర్‌గా నిలిచిన జట్టు

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

SITES / PLOTS FOR SALE

■ సైట్స్/ప్లాట్స్ KIA మోటార్స్ దగ్గరలో BEL ఎదురుగా నేషనల్ హైవే ప్రక్కన DTCP అప్రూవ్డ్, బ్యాంకు లోన్ సదుపాయంతో అమ్మకమునకు కలవు. రిజిస్ట్రేషన్‌కు సిద్ధంగా ఉన్నవి. సంప్ర॥ 7676100009, www.royalprovince.com [A-3883]

రియల్ ఎస్టేట్

■ ATP-బెంగళూరు హైవే R.K. ఫంక్షన్ హాల్ తర్వాత డూప్లెక్స్ హౌస్‌లు 2BHK కలవు. & ATP, తాడిపత్రి, అమరావతి హైవే కొర్రపాడు దగ్గర్లో 15 సెంట్ల ఫామ్‌హౌస్‌లు కలవు. సంప్ర : అబ్దుల్ : 9502861299 [A-3903]

ప్రగతి రియల్ ఎస్టేట్

■ ATP టౌన్‌కి 6 కి.మీ. లోపు అన్ని రకాల ఇండ్లు, స్థలాలు అపార్ట్‌మెంట్స్ అర్జెంట్‌గా అమ్మబడును / కొనబడును. మీ బడ్జెట్‌లో స్థలం చూపించి క్వాలిటీతో ఇల్లు / కాంప్లెక్స్‌లు నిర్మించి ఇవ్వబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం కల్పించబడును. 9491429708. [A-827]

బాడుగకు కావలెను

■ అనంతపురం నగరంలో Skill Development Training Centre కొరకు 100 మంది విద్యార్థులు ఉండుటకు School (or) College Building బాడుగకు కావలెను. Contact : 9550970818, 8919704962 [A-3895]



Education

EDUCATION

■ 2 సం॥రాల B.Ed సీటు కేవలం రూ॥ 25,000 మాత్రమే D.Ed సీటు (TTC) కేవలం 35,000 మాత్రమే. సంప్ర: సెల్ : 9000071144, 9908804343, 9059143 961 [C-0885375]

Services

GOLD FINANCE

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617542]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6124]

BUSINESS OFFER



■ శశిశ్రీ క్యాండిల్స్&అగరబత్తులు,కప్పుసాంబ్రాన్ని తయారి నేర్పించబడును. అచ్చులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసిన వాటిని కొనబడును.9542424959, 7097835856. [T-0890834]

■ మెట్రో ఎంటర్‌ప్రైజెస్ః తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మిషన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం॥ బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 9885604905 [G-676397]

పుట్ట గొడుగుల పెంపకం మష్రూమ్స్ డీలర్‌షిప్

■ పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఇంటిలో గంట పనిచేస్తూ అధిక ఆదాయం. శిక్షణ ఇచ్చి పుట్టగొడుగులు మేమే కొంటాం మష్రూమ్ విత్తనాలు(స్పాన్) లభించును. నోట్ : ఫంక్షన్లకు, మష్రూమ్ సప్లై చేయబడును.మష్రూమ్స్ అమ్ముటకు డీలర్స్ కావలెను.సంప్ర: 9966158007 [C-699311]

AYURVEDIC



■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

BEAUTY CARE

■ సున్నిపిండి సోప్, హెయిర్ రిమూవర్ ఆయిల్, ఫరెవర్,క్లాసిక్ బ్యూటీక్రీం,వాటర్ హైర్ ఆయిల్స్,స్త్రీల చెస్ట్ ఫిట్ ఆయిల్స్(450/-), ఆర్థిక స్తోమత కల్గిన ఏరియా డీలర్: 9866966117. [T-0890598]

ASTROLOGY

■ ప్రఖ్యాత జ్యోతిష్యులు శర్మగారిచే ఉద్యోగ, వ్యాపార, వివాహ, సంతాన, ఆర్థిక సమస్యలకు మీ ఇంటి వద్దనే పరిష్కారం. సమస్య ఉన్న వారు మాత్రమే సంప్ర॥ 99488 31875. [V- 6165]

శ్రీకృష్ణ జ్యోతిష్యాలయం

■ మైసూర్‌కు చెందిన ప్రఖ్యాత జ్యోతిష్యులు శ్రీ జనార్ధన్ జ్యోషి గారు, మీ బొటన వ్రేలి ముద్ర, హస్త రేఖ,జాతకం చూసి సంపూర్ణ భవిష్యత్ చెప్పెదరు.అన్ని సమస్యలకు శాశ్వత, శాస్త్రోక్త, శీఘ్ర పరిష్కారం చూపెదరు. జాతకం లేని వారికి నామశాస్త్రం ప్రకారం చెప్పెదరు. & స్వచ్ఛమైన జాతి రాళ్ళు చెప్పెదరు. సంప్ర: దేవాంగభవనం, రూ.నెం. 301, 1వ రోడ్డు, ATP, 9908626148 [A-3522]

Wanted

WANTED

■ అనంతపురం నందు Max Life అడ్వయిజర్స్ కావలెను. జీతం: 10 వేలు + కమీషన్, Age : 26 M/F, వ్యాపారులు, గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు. సంప్ర: 7799903666, 7013780225. [A-599354]

■ ఉద్యోగాలు: అనంతపురం, ధర్మవరంలో YMMC కంపెనీలో10th, ఇంటర్,డిగ్రీ,28 సం. లోపు యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కలవు.నో ఫీ, రూం ఫ్రీ. 8688427370. [T-0890794]

■ శ్రీ సాయిరాం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనంతపురం (లోకల్) నందు జాబ్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ రిసెప్షనిస్ట్స్, టెలికాలర్స్, Tally ఆపరేటర్స్, సూపర్‌వైజర్, సేల్స్ బాయ్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టీచర్స్, వార్డెన్స్ కావలెను. Qua : 10th to P.G. సంప్ర॥ రాజు రోడ్డు, ATP. Cell: 8977578478 [A-3897]

■ తాడిపత్రి, గుత్తి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, యాడికి చుట్టుప్రక్కల అన్ని గ్రామాల వారీగా రియల్ ఎస్టేట్‌లో మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. కమీషన్ + ఇన్సెంటివ్స్ + భోజన సదుపాయం కల్పించబడును. రిటైర్డ్ ఉద్యోగులు, పోస్టల్ / LIC ఏజెంట్స్ & నిరుద్యోగులకు సువర్ణావకాశం. సంప్ర॥ 7013623545, 9347325599. [A-3884]

■ రాజు ఫ్లెక్స్ ప్రింటింగ్ నందు ఫొటోషాపులో అనుభవం ఉన్న డిజైనర్లు కావలెను. తెలుగు టైపింగ్ రావలెను. జీతం : 10,000/- అనుభవం గల వారికి ప్రాధాన్యత. 9866366635, 9177198103. [A-3902]

■ ఆర్యవైశ్య నిరుద్యోగులకు ఉపాధి కల్పన. విద్యార్థులకు వ్యాపారం చేసుకునే వారికి పెట్టుబడి అవకాశం కల్పించబడును. శ్రీఆర్య వైశ్య సేవా సంఘ్ గుంటూరు.email:thegandhimargh@gmail.com 9491942897 [G-676379]

■ ప్రముఖ సంస్థలో పని చేయుటకు యువతీయువకులు మంచి సువర్ణ అవకాశం. ఆకర్షణీయమైన జీతం. అందరూ అర్హులే. సంప్ర: 7032699299. [M-598535]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■ పెస్ట్ కంట్రోల్ కంపెనీలో పనిచేయుటకు పురుషులు కావలెను. Area: Hyd., Sal: 8,000/-+ రూమ్ + మీల్స్ బస్ పాస్ సౌకర్యం. డ్యూటీ: 12 గంటలు. Cont: 9652702424. [H-684353]

■ Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్(34), ఫీల్డ్ ఆఫీసర్స్–27, ఇన్‌చార్జెస్–19, ప్యాకర్స్–43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18–35, Qul: 7th–డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■ వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ॥వై, జూ॥అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/– వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్రః 99488 50862, 99488 50896 [G-628]

■ (డియస్‌ఎ) ప్రైవేట్ బ్యాంకింగ్‌లలో పనిచేయటానికి యువతి/ యువకులు కావలెను. విద్యార్హత: ఏదైనా డిగ్రీ జీతం రూ.12,500 నుండి 20,000 వరకు. సంప్రదించండి: 8951603277. [QA-19347]

■ బెంగళూరు నందు పనిచేయుటకు 10th, ఇంటర్, I.T.I., డిప్లొమా అభ్యర్థులు కావలెను. జీతం : 11 వేలు + PF + ESI, ఎటువంటి ఫీజు లేదు. డైరెక్ట్ జాయినింగ్ : 9642091514 [A-599355]

■ డా॥ రెడ్డి ఫౌండేషన్ (GROW), నిరుద్యోగులకు ఉద్యోగ నైపుణ్యం నందు శిక్షణ ఇచ్చి, ప్రముఖ కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశం కల్పించబడును. 7032649941, 9177571665 [A-3901]

■ డా॥ రెడ్డి ఫౌండేషన్ నందు పనిచేయుటకు ఫీల్డ్ అసిస్టెంట్స్ కావలెను. Q : ఇంటర్/డిగ్రీ, బాలాజి టవర్స్, ATP. ఇంటర్వ్యూ: 4-1-2018 @ 9 AM to 5 PM. 7032649941, 9177571665 [A-599352]

■ ఆంధ్రప్రదేశ్ రాజధానిలో NAAC మరియు NBA అక్రిడియేషన్ కలిగిన ఇంజనీరింగ్ కళాశాలకు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్స్‌గా పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్థులు కావలెను. 81870 27777 [B-2557]

■ తిరుపతిలోని ప్రముఖ మెన్స్ సెలూన్‌లో పనిచేయుటకు హేర్ కటింగ్, బ్యూటీషన్‌పై అనుభవం ఉన్నవారు కావలెను. 9966608822, 9533333613 [T-881999]

■ సోలార్ కంపెనీ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 15 వేలు + రూం ఫ్రీ. ఇంటర్వ్యూ: 4,5-01-18, సంప్ర: నవత ట్రాన్స్‌పోర్ట్ opp: విద్యుత్ భవన్, కొత్త బస్టాండ్ కర్నూలు. 70327 82366. [L-700551]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మనోనేత్రంతో ముందడుగు

- లూయీ బ్రెయిలీ లిపితో ఉన్నత విద్య
- పలు ఉద్యోగాల్లో రాణింపు
- నేడు లూయీ బ్రెయిలీ 209వ జయంతి

అనంతపురం సప్తగిరి సర్కిల్:

కంటిచూపు లేకపోయినా మనోనేత్రంతో ముందడుగు వేశారు. ఆర్డీటీ అందించిన విద్యాబుద్ధులతో ఉద్యోగాలు సాధించారు. ఒకరు ప్రొబేషనరీ అధికారిగా, మరొకరు క్లరికల్ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నారు. వారిద్దరూ ఆర్డీటీ కూడేరు వికలాంగుల పాఠశాల విద్యార్థులే కావడం విశేషం. ఆర్డీటీ సంస్థ అందించిన విద్యాబుద్ధులే తమనీ స్థాయిలో నిలబెట్టాయని వారు చెబుతున్నారు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా చేరాల్సిన గమ్యానికి చేరేంత వరకు మనం ప్రయత్నిస్తే విజయం సాధిస్తామని వారు చెబుతున్నారు. నేడు లూయీ బ్రెయిలీ 209 జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు అంధ ఉద్యోగులపై ప్రత్యేక కథనం.





విధులు నిర్వహిస్తున్న శశిధర్‌బాబు



మాది ఆత్మకూరు మండలంలోని సింగంపల్లి గ్రామం. తండ్రి వెంకటేశులు వ్యవసాయం చేసి కుటుంబ పోషణ చేస్తున్నాడు. తల్లి యశోదమ్మ గృహిణి. నేను 5వ తరగతి వరకు జిల్లాలోని కూడేరు ఆర్డీటీ పాఠశాలలోనూ, 6 నుంచి 10 వరకు ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రత్యేక అవసరాల విద్యార్థులు, సేవామందిర్, ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని నేత్ర విద్యాలయంలో అభ్యసించాను. డిగ్రీ బీ. కాం కంప్యూటర్స్ చేసి 2014లో మహబూబ్‌నగర్‌లోని ఆంధ్రప్రగతి గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో క్లరికల్ ఉద్యోగం సాధించా. అనంతరం 2015లో ఎస్‌బీఐ నిర్వహించిన పరీక్షల్లో పీఓ ఉద్యోగం తెచ్చుకున్నాను. ప్రస్తుతం అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డు బ్రాంచ్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నాను.

-శశిధర్ బాబు, ఎస్‌బీఐ అసిస్టెంట్ మేనేజర్, అనంతపురం



మాది బుక్కపట్నం మండలం కృష్ణాపురం. నాన్న ఆదినారాయణ, తల్లి చౌడమ్మ ఇద్దరు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నేను ఆర్డీటీ కూడేరు పాఠశాలలో 3 ఏళ్ల పాటు, బత్తలపల్లి పాఠశాల, సేవామందిర్‌లోని గురుకుల పాఠశాలలో 10వ తరగతిని పూర్తి చేశాను. అనంతరం ఇంటర్మీడియట్‌ను ఎస్వీ జూనియర్ కళాశాల, తిరుపతిలోను, డిగ్రీ(బీ.ఏ)ను ఎస్వీ యూనివర్శిటీలో పూర్తి చేశాను. అనంతరం 2011లో ఓపెన్ క్యాటగిరిలో క్లరికల్ ఉద్యోగాన్ని సాధించా. ప్రస్తుతం అనంతపురం నగరంలోని విద్యుత్‌నగర్ సర్కిల్‌లో ఎస్‌బీఐ బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్నాను.

– నారాయణస్వామి,ఎస్‌బీఐ క్లర్క్, అనంతపురం

నేడు సైకిల్ ర్యాలీ

అనంతపురం టౌన్:

విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని నూతనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం 10 గంటలకు కొత్తూరు జూనియర్ కళాశాల మైదానం నుంచి సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నవయుగ విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వీరేంద్ర ప్రసాద్ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

అనంతపురం: నగరానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ విభాగం నాయకుడు మహమ్మద్ షఫీ(57) మంగళవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న షఫీకి హఠాత్తుగా మంగళవారం గుండెనొప్పి కూడా వచ్చింది. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పలువురు నాయకులు షఫీ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పార్టీ కార్యక్రమాల్లో చాలా చురుకుగా పాల్గొనేవాడని, మంచి నాయకుడిని కోల్పోయామంటూ పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు వాపోయారు. మృతునికి భార్య షమీమ్(వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నాయకురాలు), కూతురు షాతాజ్‌బేగం(వైఎస్సార్ విద్యార్థి విభాగం), కుమారుడు షకీల్ ఉన్నారు. ఆ పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త నదీం అహ్మద్, మాజీ మేయర్ రాగే పరశురాం, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైవీ శివారెడ్డి, నాయకులు అనంత చంద్రారెడ్డి, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, ఆలుమూరు శ్రీనివాసరెడ్డి, యూపీ నాగిరెడ్డి, చింతా సోమశేఖర్‌రెడ్డి, కృష్ణవేణి, కేఎల్ దేవి తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



షఫీ (ఫైల్)

వెండితెర	తెలుగు/హిందీ/ఇంగ్లిష్
అనంతపురం	
నీలిమ	- రాజాది గ్రేట్
ఎస్వీ సినిమాక్స్	- ఎంసీఏ
త్రివేణి	- టైగర్ జిందాహై
తరంగిణి	- ఒక్క క్షణం
తేజస్విని	- జవాన్
శాంతి	- హలో
సుధ	- 2 కంట్రీస్
గౌరి	-జుమాంజీ
గంగ	- ఒక్క క్షణం
గాయత్రి	- 2 కంట్రీస్
గౌతమి	-ప్రాజెక్టు జడ్

డీఎస్పీ ఖాసీంసాబ్ సేవలు ప్రశంసనీయం

- జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్



ఖాసీంసాబ్‌కు సన్మానిస్తున్న ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

అనంతపురం: జిల్లా కేంద్రంలో ఉన్న అనంతపురం డీటీసీ (డిస్ట్రిక్ ట్రైనింగ్‌సెంటర్) డీఎస్పీగా ఖాసీంసాబ్ చేసిన సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. డీటీసీ డీఎస్పీగా ఉన్న ఖాసీంసాబ్ రాష్ట్ర డీజీపీ కార్యాలయానికి బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో వీడ్కోలు సభ నిర్వహించి ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ హాజరై మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బందికి డీటీసీలో నిర్వహించిన వివిధ శిక్షణా కార్యక్రమాలు, కోర్సులను ఖాసీంసాబ్ విజయవంతం చేశారన్నారు. జిల్లా రోడ్డు భద్రత విభాగానికి నోడల్ అధికారిగా ఉంటూ సిబ్బందిని ఎప్పటికప్పుడు సమాయత్తం చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఖాశింసాబ్‌ను జిల్లా ఎస్పీ పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మల్యాద్రి, ప్రస్తుత డీటీసీ డీఎస్పీ రామకృష్ణయ్య, అనంతపురం డీఎస్పీ వెంకట్రావు, ఎస్‌ఐలు వంశీకృష్ణ, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

10న ఎల్కేపీలో ముగ్గుల పోటీలు

అనంతపురం కల్చరల్: ఎల్కేపీ ఆధ్వర్యంలో నగరంలోని లలితకళా పరిషత్తులో ఈనెల 10న సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎల్కేపీ కార్యదర్శి నారాయణస్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.3000, ద్వితీయ బహుమతిగా రూ.2000, తృతీయ బహుమతిగా రూ.1000 నగదు బహుమతులతో పాటు పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులందిస్తామన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 9లోపు నేరుగా లలితకళాపరిషత్తులో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9494 900 276 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీల విజేతలకు అభినందన

అనంతపురం ఎడ్యుకేషన్: ఇటీవల నగరంలో జరిగిన జోన్–1 బాస్కెట్‌బాల్ సీనియర్ విభాగం (బాలురు, బాలికలు)లో సత్తా చాటి విజయం సాధించిన డ్రైవర్స్‌కాలనీలోని శ్రీసాయి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం బుధవారం అభినందించింది. విజయంలో విద్యార్థులు పి.సాయినిషాంత్‌రెడ్డి, ఎస్.షమీర్, బి.పల్లవి, వి.నందిని కీలకపాత్ర పోషించారని యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ కె.వుల్లారెడ్డి, డైరెక్టర్లు టి.రామకృష్ణారెడ్డి, పీఈటీ పి.కేశవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో సెయింట్ థామస్ విద్యార్థుల ప్రతిభ



విజేతలుగా నిలిచిన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

అనంతపురం ఎడ్యుకేషన్: కర్ణాటక రాష్ట్రానికి చెందిన యోగా అకాడమి వారు బుధవారం బెంగళూరులో నిర్వహించిన సౌత్ ఇండియా యోగా పోటీల్లో నగరంలోని సెయింట్ థామస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. విద్యార్థులు కేవీఎస్ నాని, జి.రిషిత్‌కుమార్, టి.యామినిరెడ్డి, అమరేశ్వరి, జి.ప్రేమ్‌కుమార్, జి.కారుణ్యారెడ్డి, జి.శ్యాంసుందర్‌లను కరస్పాండెంట్ వీవీ వందన, హెచ్‌ఎం వెంకటరెడ్డి, యోగా మాస్టరు సుధాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

దళిత సమస్యలు పరిష్కరించండి

అనంతపురం సప్తగిరి సర్కిల్: దళిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాదిగ విద్యార్థి సమాఖ్య నాయకులు బుధవారం ఎస్కేయూలో పెద్ద ఎత్తున ఆందోళనను చేపట్టారు. ఎంఎస్‌ఎఫ్ యూనివర్శిటీ అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ ఎస్కేయూకు అనుబంధంగా ఉన్న స్కీయాడ్‌లో టెట్, డీఎస్సీ, గ్రూప్స్ పరీక్షలకు కోచింగ్‌ను ప్రారంభించాలన్నారు. అంతేకాక నిలిచిపోయిన ఎస్సీ, ఎస్టీల ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం రిజిస్ట్రార్ సుధాకర్‌బాబుకు వారు వినతిపత్రాన్ని అందించారు. తిరుపాలు, జగదీష్, శంకర్, శివ, అశోక్, ప్రసాద్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడి పూజలు

అనంతపురం కల్చరల్: స్థానిక మారుతీనగర్‌లోని అయ్యప్ప దేవస్థానంలో బుధవారం మణికంఠుడికి నిర్వహించిన పడిపూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.వందలాది మంది అయ్యప్ప మాలధారులు చేసిన అయ్యప్ప శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ప్రధాన అర్చకులు వాసుదేవన్ ఆద్యంతం కేరళ పద్ధతుల్లో అయ్యప్ప పడిపూజలను జరిపించారు. నిర్వాహకులు హరినాథరెడ్డి నేతృత్వంలో మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాద వినియోగంతో పాటు అన్నదానం జరిగింది.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?

10th Class Special

బయాలజీ (తె.మీ.)



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.



మూత్రం తయారీ విధానం

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.


First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.



3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these





3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒




∴ U is the daughter of Y ⇒



Y is the only child of D and D is married to X ⇒




D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations



5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3


6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q


T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V

⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2

9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?



చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.

10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.


అంకెలు కలపండి రంగులు వేయండి





పూరించండి






కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!





ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి





F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE

పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

ఉత్తమ ప్రతిభకు అవార్డులు



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న శింగనమల ఐఈఆర్టీ అక్కమ్మ



మిడుతూరు స్కూల్ టీచరు శ్రీల్పి శైలజ



వెంకటాపురం స్కూల్ టీచరు విజయలక్ష్మి



ఎంజీఎం స్కూల్ హెచ్ఎం జీవరత్న



కురుగుంట కేజీబీవీ తెలుగు సీఆర్టీ రూనీస్



తాడిపత్రి కేజీబీవీ సీఆర్టీ విజయవాణి



అమడగూరు కేజీబీవీ ఎస్ఓ శిరీష

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్రస్థాయి మహిళా అవార్డులను జిల్లా నుంచి ఏడుగురు టీచర్లు అందుకున్నారు. బుధవారం విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ అవార్డులు తీసుకున్నారు. - అనంతపురం ఎడ్యుకేషన్

అనంతకు చేరిన న్యూజిలాండ్ జట్టు



న్యూజిలాండ్ క్రీడాకారులను ఆహ్వానిస్తున్న జిల్లా క్రీడాకారులు

అనంతపురం సప్తగిరి సర్కిల్: న్యూజిలాండ్ అండర్ – 15 జట్టు జిల్లాకు చేరుకుంది. హట్‌హాక్స్(వెల్లింగ్‌టన్)కు చెందిన ఆ జట్టు సభ్యులను జిల్లా క్రీడాకారులు ఘనంగా స్వాగతించారు. క్రీడాకారులు, కోచ్‌లు, తల్లిదండ్రులతో కూడిన 37 మంది సభ్యుల బృందం నగరానికి చేరుకుంది. సాయంత్రం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నారు. నేటి నుంచి 11వ తేదీ వరకు స్థానిక అనంత క్రీడా గ్రామంలో మన జిల్లాకు చెందిన అండర్–14 జట్టుతో న్యూజిలాండ్ జట్టు ఢీ కొంటుంది. టోర్నీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్ తెలిపారు. గురువారం టోర్నీ ప్రారంభోత్సవం ఉంటుందని కార్యక్రమానికి ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ అతిథిగా హాజరవుతారన్నారు.

ఆంధ్ర జట్టు కెప్టెన్‌గా అర్జున్ టెండూల్కర్





అర్జున్ టెండూల్కర్, మల్లికార్జున

అనంతపురం సప్తగిరి సర్కిల్: కేరళలో ఈ నెల 6 నుంచి జరగనున్న బీసీసీఐ దక్షిణ భారత అండర్–14 అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర జట్టు అండర్–14 కెప్టెన్‌గా అర్జున్ టెండూల్కర్ ఎంపికయ్యాడు. జిల్లాకు చెందిన అర్జున్ టెండూల్కర్, మల్లికార్జునలు జట్టులో స్థానం సంపాదించారు. అర్జున్ టెండూల్కర్ జట్టులో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా అంతర్ జిల్లా పోటీల్లో అద్భుతమైన బ్యాటింగ్‌తో రాణించి, రాష్ట్ర ప్రాబబుల్స్‌లో రాణించడంతో నాయకత్వ బాధ్యతలను అప్పగించారు. జిల్లాకు చెందిన మరో క్రీడాకారుడు మల్లికార్జున అంతర్ జిల్లా క్రీడా పోటీల్లో రాణించి 28 వికెట్లు తీసి రాష్ట్ర జట్టులో స్థానం సాధించాడు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

షటిల్ టోర్నీ రెఫరీగా వేణుగోపాల్



అనంతపురం సప్తగిరి సర్కిల్: జాతీయస్థాయి అండర్–19 షటిల్ టోర్నీ రెఫరీగా అనంతకు చెందిన వేణుగోపాల్ ఎంపికైనట్లు జిల్లా అండర్–19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ నెల 10 నుంచి 13 వరకు పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జరగనున్న జాతీయస్థాయి అండర్–19 షటిల్ టోర్నీలో రెఫరీగా వ్యవహరిస్తారన్నారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.
– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.
– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరఫున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• రాఖీ బంధం



• ఆప్యాయ పలకరింత



చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..! మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



రైతు బతుకుల్లో... పాలు పొంగిస్తా!



గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు





ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.